1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | ఏప్రిల్ 15 , 2024 | www.navatelangana.com

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో ఆదివారం డాక్టర్ వీరబ్రహ్మం సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో షుగర్, బీపీ, ఆస్తమా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నెమరుగొమ్ముల రామ్మోహన్ రావు, పూర్వాధ్యక్షులు గుండ్లపల్లి నారాయణ, క్లబ్ ప్రధాన కార్యదర్శి అండెము వెంకటేశ్వర్లు, క్లబ్ కోశాధికారి వరకాంతం నారాయణరెడ్డి పాల్గొన్నారు.

నీటి సంపులో పడి బాలుడు మృతి

నవతెలంగాణ - చండూరు

నీటి సంపులో పడి బాలుడు మృతిచెందిన సంఘటన ఆదివారం మండలంలోని నెర్మట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... నారపాక జంగులు సంతోష కు ఇద్దరు ఆడపిల్లలు, ఒక పిల్లవాడు ఉన్నారు. వీరు దినసరి కూలీలు. చిన్న కుమారుడు అక్షయ్ (4) ప్రతిరోజు అంగన్వాడి స్కూల్ కు వెళ్లేవాడు. ఆదివారం సెలవు దినం కావడంతో స్కూల్ కి వెళ్లలేదు. తల్లిదండ్రులు ఇద్దరు దినసరి కూలి కావడంతో పనికి వెళ్లారు. చిన్నారులు ఇంటి వద్ద ఆడుకుంటూ, తమ ఇంటి ముందు ఉన్న నీటి సంపులో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. ఇది గమనించిన చుట్టుపక్కల వాళ్ళు నీటి సంపులోకి దిగి బయటికి తీసేసరికి బాలుడు అప్పటికే చెందాడు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో బాలుడు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు.



అంబేద్కర్ దేశానికి ఆరాధ్యుడు



మిర్యాలగూడ

నవతెలంగాణ -మిర్యాలగూడ

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఆయా పార్టీలు, దళిత సంఘాల ఐక్యవేదిక, దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాలు, తెలంగాణ అంబేద్కర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డిలు వేర్వేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు దళిత సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం), కేవీపీఎస్ ఆధ్వర్యంలో...

సీపీఐ(ఎం), కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబ్కేదర్ జయంతిని నిర్వహించారు. సీపీఐ(ఎం) కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేవి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, నూకల జగదీష్ చంద్ర, మంగారెడ్డి, రేమిడల పరశురాములు, తిరుపతి రామ్మూర్తి సత్యనారాయణ రావు, కోడి రెక్క మల్లయ్య దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

కే ఎస్ ఎం డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో

కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టు అంబేద్కర్ యునివర్సిటీ లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ , యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ యన్ కోటయ్య, కౌన్సిలర్స్,పి. ప్రభాకర్ రావు ,అహమ్మద్ పాషా, రఫీ పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో ..

ఐద్వా ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి గోపన బోయిన నాగమణి ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు ఓగోటి పూలమ్మలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

నల్లగొండటౌన్ : భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ పేద వర్గాల, హక్కుల కొరకు అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడని, భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి ఆరాధ్యుడని జెడ్పీ చైర్మెన్ బండా నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు..బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం మర్రిగూడ బైపాస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లు గీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీచైర్మెన్ కటికం సత్తయ్య గౌడ్, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి,కనగల్ ఎంపీపీ కరీం పాషా,పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కార్యదర్శి సంధినేని జనార్ధన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండటౌన్

ఐద్వా ఆధ్వర్యంలో...

ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక దొడ్డి కొమురయ్య భవనంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, జిల్లా నాయకురాళ్లు తుమ్మల పద్మ, అరుణ, మంజూల, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటిసత్యం సీనియర్ నాయకుడు మల్లెపల్లి ఆదిరెడ్డితో కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి శ్రావణ్ కుమార్, కార్మిక సంఘ నాయకుడు టిటి నర్సయ్య లెనిన్, ముత్యాలు, మదర్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండటౌన్

కేవీపీఎస్ ఆధ్వర్యంలో...

కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్థానిక దొడ్డికొమురయ్య భవనంలో డాక్టర్‌బీఆర్.అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మర్రిగూడ బైపాస్ వద్ద ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అత్యున్నత స్థానాలకు ఎదగాలంటే చదువు ఒక్కటే ఏకైక మార్గమని ప్రతి ఒక్కరూ చదువు విజ్ఞానంపై దృష్టి పెట్టాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిమ్నకులంలో జన్మించినప్పటికీ అత్యున్నత చదువులు చదివి ప్రపంచ మేధావిగా ఎదిగారని ఐక్యరాజ్యసమితి సహితం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాలు జరుపుతున్నాయంటే ఎంతటి మహానుభావుడు అర్థం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శిలు గాదె నరసింహ, బొల్లు రవీందర్, ఎంవియన్ ట్రస్ట్ కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి, గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న, లక్ష్మీ ప్రసన్న సైదులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో..

రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ అధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, సీఐలు రాఘవరావు, డానియల్,కరుణాకర్, ఆర్. ఐ సూరప్ప నాయుడు,యస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

డిండి : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను గుండ్లపల్లి మండలం గోనబోయినపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పెరుమాళ్ళ అనిల్ కుమార్ , గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపేందర్ , మాజీ ఉపసర్పంచ్ మాడుగుల శ్రీనివాసులు, గోనబోయినపల్లి సంఘ బంధం అధ్యక్షురాలు బరపటి శశికళ వెంకటయ్య , కలుముల వెంకటయ్య, కిన్నెర శ్రీనివాసులు, ఇమ్మడి చెన్నయ్య, బద్దె పెద్దయ్య, మద్దెల విక్రం, మేడమోని తిరుపతయ్య, మద్దెల దామోదర్, దొడ్డి శ్రీను, ముద్దమల్ల అనిల్, ముద్దమల్ల శివ, రగడంపల్లి ఆంజనేయులు, సిగ శివ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికీ పలువురు దళిత సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు పులిమాల కృష్ణారావు ,మాజీ ఎంపీటీసీ బుడిగపాక లక్ష్మయ్య,మాజీ మార్కెట్ డైరెక్టర్ నడ్డి లక్ష్మయ్య, పబ్బు యాదగిరి, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, హైమద్ అలీ, బొడ్డు కొండయ్య,బోణిక విద్యాసాగర్, వెంకటేశ్వర్లు, కాంతయ్య, నాగార్జున, ముత్యాలు, రవీందర్, తగరం శ్రీను, మల్లయ్య, నాగయ్య, ప్రభాకర్, ఎల్లయ్య,రాజయ్య, సైదులు, నాగయ్య, విజయ్, ఈదయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని మార్కెట్‌యార్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దిశ మహిళా సేవ సమితి స్టేట్ మహిళా ప్రెసిడెంట్ కోతి ఇంద్ర పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కోతి కృపాకర్, ధనుంజయ్ గ్రామ ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో గ్రంథాలయం వద్ద అంబేద్కం జయంతిని ఘనంగా నిర్వహించారు .ఆయన చిత్రపటానికి నివాళులర్పించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ, బిజెపి 79వ బూత్ అధ్యక్షులు మొర ధనుంజయ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పున్న విష్ణు, చిట్యాల మండలం పల్లె పల్లెకు బీజేపీ ఇంటింటికి ఓబిసి కోఆర్డినేటర్ గుండెబోయిన నరసింహ , నీలకంఠం నరేష్, చిలువేరు నరసింహ, గంజి శ్రీనివాస్, గ్రంథాలయ నిర్వాహకులు నందిపాటి కృష్ణ, మోర స్వామి తదితరులు పాల్గొన్నారు.

పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ,విగ్రహాల నిర్మాణ కమిటీ చైర్మెన్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, ఎద్దులపూరు కృష్ణ, దళిత నాయకులు నూనె శ్రీకాంత్, పోకల యేసు, జిట్ట చిన్నస్వామి, బోడ స్వామి, కుక్కల మోహన్, బోడ శీను, జిట్ట శేఖర్, కౌన్సిలర్ రెమిడాల లింగస్వామి, దేశపాక రాజేష్ , నూనె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : మండలకేంద్రంతో పాటు మండలంలోని కురుమేడు గేటు,తక్కళ్లపల్లి, చాకలిశేరిపల్లి, మాల్‌వెంకటేశ్వర్‌నగర్, హరిజనాపురం తదితర గ్రామాలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కురుమేటి వెంకటరమణ అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో వికలాంగుల జిల్లా అధ్యక్షుడు జెల్లా. నర్సింహా గౌడ్, కురుమేటి డాన్ శీను, పులి కంటి యాదగిరి , మాజీ ఎంపీటీసీ పొగాకు సోమప్ప, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్యగౌడ్, క్రాంతి రెడ్డి కురుమేటి రాములు, ఎస్టీ సెల్ నాయకుడు శత్రు నాయక్, మాజీ జెడ్పిటిసి హరి నాయక్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్, పోలగొని శేఖర్, తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.విజయ్ కుమార్ నివాళులర్పించారు. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, బిజెపి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య కర్నాటి సురేష్, నగేష్, బొడ్డు మహేష్ గౌడ్, కట్ట సైదులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సండే ఏసు, ఎర్ర జగన్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కురుమేటి వెంకటరమణ పాల్గొన్నారు.



నకిరేకల్

నకిరేకల్ : బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కొనియాడారు. ఆదివారం ఆయన జయంతిని పురస్కరించుకొని బస్టాండు సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్యా, టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ తో పాటు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, నాయకులు ప్రగడపు నవీన్ రావు, దైద పరమేశం, పెండెం సదానందం, కొండ జానయ్య, రావిరాల మల్లయ్య, సామ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఆయన చిత్రపటానికి, బస్టాండ్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంటెపాక కృష్ణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వంటపాక వెంకటేశ్వర్లు, నాయకులు ఏర్పుల రాజేశ్వర్, పన్నాల శశికళ, గుడుగుంట్ల బుచ్చి రాములు, పి వెంకన్న పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని పలుచోట్ల ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలకమిటీ ఆధ్వర్యంలో,మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో,శివన్నగూడ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పలువురు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ,కార్యాలయ సిబ్బంది,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,కాంగ్రెస్ మండల నాయకులు,బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్ నాయక్, బిజెపి మండల నాయకులు, రాష్ట్ర ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డ్ సభ్యుడు నక్క యాదగిరి,వడ్డే లింగయ్య,బెన్ని,ఊరిపక్క యాదయ్య, లెంకలపల్లి రాజరత్నం, మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : నియోజకవర్గం లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్



దేవరకొండ

బాలు నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కాముల వెంకటయ్య గౌడ్ , నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ , మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ , పిఎసిఎస్ చైర్మన్లు శ్రీశైలం యాదవ్ ,జాల నరసింహా రెడ్డి ,డాక్టర్ వెణుధర్ రెడ్డి ,దేవరకొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య , కోటయ్య, వనం బుచ్చయ్య ,పెద్దలు, కర్ణాటక రాములు, లక్ష్మయ్య ,చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్,ఎస్సీ మోర్చ అధ్యక్షుడు ఇరిగి లక్ష్మయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం,జిల్లా ఉపాధ్యక్షులు సోమ నర్సింహ,జిల్లా ఓబీసీ మోర్చ కోశాధికారి బోడ ఆంజనేయులు,జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,కాసాల జనార్ధన్ రెడ్డి, పిన్నెంటి నరేందర్ రెడ్డి,భూతరాజు శ్రీహరి, ఇరిగి ఆంజనేయులు,మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు బొబ్బలి శివ,దుర్గా గణేష్,మండల ప్రధాన కార్యదర్శి చివర్ల యాదయ్య, పాల్గొన్నారు.



కేతెపల్లి

కేతపల్లి : రాజ్యాంగ పరిరక్షణ కోసం కులాలకు మతాలకు అతీతంగా ప్రజలంతా ఏకమై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు కదలాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చింతపల్లి మారయ్య మాజీ సర్పంచ్ ఏళ్ల అశోక్ రెడ్డి వంగూరి వెంకన్న పెరుకమల్లయ్య ఆది మల్ల నాగయ్య జొన్నల గడ్డ సతీష్ పాల్గొన్నారు.

నల్లగొండడెస్క్ :నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి జానారెడ్డి హిల్ కాలనీ బస్టాండులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నందికొండ మునిసిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, కౌన్సిలర్లు తిరుమల కొండ మోహన్ రావు, ఈర్ల రామకృష్ణ, శిరీష మోహన్ నాయక్, రమేష్, మద్దుకూరి రాంబాబు మాల మహానాడు జాతీయ నాయకులు గుంటి కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు జగడం బాలాజీ రావు, టౌన్ ప్రెసిడెంట్ బాబురావు,బత్తుల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

నందికొండలో తీవ్ర నీటి ఎద్దడి

- వారం రోజులుగా నీళ్లు రాక ఇబ్బందులు
- ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



నాగార్జునసాగర్ నందికొండలో వారం రోజులుగా మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో పైలాన్ కాలనీలోని బీసీ కాలనీ, టైగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ వాసులు మంచి నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. గత వారం రోజులుగా మంచినీటి సరఫరా చేసే మోటార్ మరమ్మతులకు గురికావడంతో స్థానికులు మంచి నీరు మరియు కాలకృత్యాలు తీర్చుకునేందుకు నీరు లేక నానా అవస్థలు పడుతున్నారు. మంచినీటిని ఎద్దడిని ఎదుర్కొనేందుకు స్థానికులు ట్యాంకర్లను వినియోగిస్తున్నారు. స్థానిక చైర్‌పర్సన్ అన్నపూర్ణ స్పందించి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడంతో కొంతమేర ప్రజలు ఉపశమనం పొందారు. పైలాన్ కాలనీలోని కొన్ని ప్రాంతాలలో మంచినీటి సరఫరా కాకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.. కొంతమంది ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని స్థానిక పాలకులను కోరగా మరి కొంతమంది తమ వద్ద ఉన్న క్యాన్ల ద్వారా నీటిని తెచ్చుకొని వినియోగించుకుంటున్నారు. ఎలాంటి సమ్మర్ యాక్షన్ ప్లాన్ లేకుండా అధికారులు, పాలకులు వ్యవహరించడం వల్ల తరచు ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. సమస్య వచ్చినపుడే పాలకులు హడావుడి చేసి చేతులు దులుపుకొందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. ఆదివారం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే జహంగీర్ కు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ ఎన్నికలు ధన బలం, ప్రజాబలం మధ్య జరిగే ఎన్నికలన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు అయినందున ఈ ఎన్నికలలో అవకాశవాదులను, మతోన్మాదులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించి ప్రజలపై అనేక భారాలు మోపుతున్న బిజెపిని ఓడించడం ద్వారానే దేశానికి మేలు జరుగుతుందన్నారు. నిత్యం ప్రజా సమస్యలే అజెండాగా రైతులు, కార్మికులు, పేద ప్రజల అభ్యున్నతికై అలుపెరగని పోరాటం నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించేందుకు ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు పన్నాల శశికళ, ఒంటెపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, ఆర్ ఇందిరా, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు దేశబోయిన స్వరూప నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యల కోసం పోరాటాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్న మచ్చలేని నాయకుడన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసిన నాయకుడైనటువంటి జహంగీర్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, గ్రామ కార్యదర్శి పంది నరేష్ , ఆరూరి చంద్రకళ ,జయమ్మ ,కలమ్మ, గోలి చంద్రమ్మ ,అలివేలు బుచ్చమ్మ పాల్గొన్నారు.

ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్

- బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలి
- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి


నవతెలంగాణ-మిర్యాలగూడ



మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆధారాలు లేని ఆరోపణలు చేస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని నందిపాడ్ టీఎన్ఆర్ గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరంలో లక్షల కోట్ల అవినీతి జరిగిందని, దాని నిర్మాణం అభద్రతగా ఉందని ప్రభుత్వం విమర్శించిందని, అదే ప్రభుత్వం నీటి కొరత ఉందని మాజీ సీఎం కేసీఆర్ ఒక సభలో సమస్యను లేవనెత్తడంతో తెల్లారే కాళేశ్వరం ద్వారా సాగునీరు అందించిందన్నారు. యాసంగి పంటకు నీరు ఇస్తామని రైతులను సాగు చేసుకోమని హామి ఇచ్చిన ఒక్క తడి నీరు ఇస్తే పంట చేతికొస్తుందని ప్రతిపక్షం మొత్తుకున్నా వినలేనదన్నారు. దీని వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండి రైతులు నష్టపోయారన్నారు. తట్టుకోలేక 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తిస్తుందే తప్పా రైతుల గురించి ఆలోచించడం లేదని అన్నారు. గత ప్రభుత్వం నాగార్జునసాగర్‌లో 505 అడుగుల నీటి మట్టం డెడ్ స్టోరేజీలో ఉన్నా రైతుల క్షేమం కోరి సాగునీటికి విడుదల చేసి రైతులను రక్షించిందన్నారు. నేడు 515 అడుగుల నీరు ఉన్నా కూడా కాంగ్రెస్ రైతులపై చిత్తశుద్ధి లేక నీటి విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. నీ కాంగ్రెస్ మంత్రివర్గం రాష్ట్రంలోని ప్రతి రైస్ మిల్లు నుంచి రూ.2కోట్ల నుంచి రూ.8కోట్లు బెదిరించి వసూలు చేసి ఢిల్లీకి పంపించారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర కుమార్ నాయక్ మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి తిప్పన విజయసింహారెడ్డి ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు

రూ.2లక్షలా 71వేల నగదు పట్టివేత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఎన్నికల కోడ్ సందర్భంగా ఆదివారం స్థానిక హైదరాబాద్ మెయిన్ రోడ్ పైన ఎస్సై రామ్మూర్తి ఆధ్వర్యంలో వచ్చిపోయే వాహనాలను తనిఖీలు చేపట్టారు .ఈ తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులు ఎలాంటి ఆధారుల్లేకడా రూ.2 లక్షలా 71000 నగదును తీసుకు వెళుండగా పట్టుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామ్మూర్తి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు, వ్యాపారస్తులు రూ.50 వేల నగదు కంటే ఎక్కువ మొత్తాన్ని డబ్బును వెంట తీసుకు వెళ్ళరాదని ఒకవేళ ఎక్కువ మొత్తంలో డబ్బు తీసుకువెళ్లాలంటే ఆ డబ్బుకు సంబంధించినటువంటి పూర్తి వివరాలు ఉండాలని అన్నారు.

'కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు'

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నటువంటి కుందూర్ రఘువీర్ రెడ్డికి మిర్యాలగూడ లోని స్థానిక క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర భట్రాజ్ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కూరపాటి నరసింహారాజు, రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సరికొండ రుషికేశ్వర్ రాజు లులి మర్యాదపూర్వకంగా కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.. ఈ కార్యక్రమం లో సూర్యాపేట జిల్లా యువజన అధ్యక్షులు రఘురామరాజు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బొల్లెపల్లి సత్యనారాయణ రాజు, నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కారంపూడి విజయ్ రాజు, మధు సుధన్ రాజు, దూపాటి రంజిత్ రాజు తదితరులు పాల్గొన్నారు .

ధాన్యం కొనుగోలు కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తాగునీరు లేక అక్కడికి వచ్చిన రైతులు ఇతరులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి ఆదివారం సొంత ఖర్చులతో తన అనుచరులను పంపించి చలివేంద్రం ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి రాష్ట్ర అధ్యక్షురాలు గాలెంక ఇందిరా, ఐకేపీ కమిటీ సభ్యులు బిరుదొజు యాదమ్మ, మేకల భవాని, ఫర్హానా, చంద్రకళ వివిధ గ్రామాల నుంచి రైతులు దోటి పరమేష్, రమేష్, రాములు, కొండయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల మరమ్మతుల పరిశీలన

నవతెలంగాణ-మునగాల



మండలంలోని తాడువాయి గ్రామ పంచాయతీ పరిధిలోని తాడువాయి తండలో ప్రాథమిక పాఠశాల మరియు అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మతు పనులను ఆదివారం మండల ప్రత్యేక అధికారి శిరీష పరిశీలించారు. తండలో మంచినీటి సరఫరాపై తండ వాసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నరసింహుల గూడెం ఎస్సీ కాలనీలో మంచినీటి సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంకు ద్వారా నీటి సరఫరాను పరిశీలించారు. గ్రామాల్లో మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడాలని పంచాయతీ కార్య దర్శులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ రమేష్ దీన దయాల్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

అనురాధను పరామర్శించిన నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ తండ్రి రాపోలు నరసయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ,మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచనా విధానాలతో ముందుకు సాగాలి

- రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి
- మాజీ మంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



అంబేద్కర్ ఆలో చనా విధానంతో సమా జంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగా లని మాజీ మంత్రి ,శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రైతు బజార్ వద్ద నిర్వహించిన వేడుకల్లో ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత దేశానికి అందించిన రాజ్యాంగ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆయన కల్పించిన హక్కులతో సమాజంలో దళితులంతా నేడు ఉన్నతంగా జీవిస్తున్నారన్నారు. దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగం అందించిన ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని ఆకాంక్షించారు. అనంతరం పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి గత 14 రోజులుగా జ్ఞానదీక్ష తీసుకున్న అంబేద్కరిస్టులు తమ దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ, అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మెన్ పేరుమళ్ళ శ్రీనివాస్, ఎంపిపి నెమ్మది భిక్షం, పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు జంగం కరుణాకర్, ఎస్ఎస్పి అధ్యక్షులు అనుమలపురి కృష్ణ, బిఎస్ఐ అధ్యక్షులు గట్టు గోపి, జ్ఞాన దీక్ష చేపట్టిన అంబేద్కరిస్టులు నామ నాగయ్య, కట్ల మురళి, బొప్పని అనిల్, బొప్పని సృజన్, కోడిరెక్క సుదర్శన్, సుధాకర్లతో పాటు అనుమలపురి జానకిరాములు, లింగం రామకృష్ణ, నామ సైదమ్మ, కట్ట సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరం..ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్



సూర్యాపేట...

- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు


భారత రా జ్యాంగ నిర్మాతగా భారత దేశ జౌన త్యాన్ని ప్రజా స్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత జ్ఞాన శిఖరం, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సంద ర్భంగా ఆదివారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ లో అదనపు కలెక్టర్ బిఎస్.లత తో కలసి బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత కీర్తిని పెంపొందింపజేసిన ఒక ఉన్నత శిఖరం భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, వారి మహోన్నత సేవలు నాటికి, నేటికి స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఈఓ అప్పారావు, ఆర్‌డిఓ వేణు మాధవ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి లలిత, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు,టిఎన్‌జిఓయస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్,చిన్న శ్రీరాములు, జి ఎల్లయ్య మాదిగ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. విద్యుత్ సౌకర్యంలేని రోజుల్లోనే దీపాల కింద చదువుకున్న అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ఎదిగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, వేనారెడ్డి, అంజాద్ అలీ,దిలిప్ రెడ్డి, రెబల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో

భారత రత్న డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ



తుంగతుర్తి......

కార్యక్రమంలోఉద్యమ కారుల ఐక్య వేదిక రాష్ట్ర మీడియా ఇంచార్జ్ అనంతుల మధు ,భాషిపంగు సునీల్, పంతం యాకయ్య, దారావత్ వెంకటేష్ నాయక్, గుండాల సందీప్, కొలికపంగు వాసు, బయ్యా ముక్కటి యాదవ్, సురేష్, గోపినాథ్, శిలోజు గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న అవార్డు గ్రహీత,దేశంలోని సామా జిక విభజనపై, అసమా నత్వంపై తన జీవితాంతం అలు పెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని వారి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.అంతకుముందు ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య,వివిధ విద్యార్థి సంఘాల,ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు వెలకట్టలేనివని ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలనిసీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కుంచాల శ్రీనివాస్ రెడ్డి,తన్నీరు వెంకన్న,జయరాజ్,గుండాల శివ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటరూరల్ : రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి మండల పరిధిలోని సోలిపేటలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోగిరెడ్డి వెంకట్ రెడ్డి, బీరవోలు శేఖర్ రెడ్డి, కందుల కుశలవరెడ్డి, అశోక్ రెడ్డి, మారం నాగిరెడ్డి, తడకమల్ల రంగయ్య, మేకల జయరాములు, నర్ర పరమేష్, గోళ్ళ రమేష్, ఉగ్గ మల్లికార్జున్, బొడ్డు బాలకృష్ణ, బీరవొలు నరేందర్ రెడ్డి, ఈదుల లింగయ్య సంపతి సురేందర్, సూరం దామోదర్ రెడ్డి, పబ్బా ప్రేమ్ రాజ్,సాంబార్ చంద్రశేఖర్, పోలెపాక శ్యాంసుందర్, పావురాల



నేరేడుచర్ల....

నాగేష్ బీరవోలు సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని నేరేడుచర్ల పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయం అరబండి భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న ఐదుగురు మేధావులలో ఒకరైన బిఆర్ అంబేద్కర్ కూడా అణచివేతకు గురయ్యాడని, బిఆర్ అంబేద్కర్ కు భారతరత్న అవార్డు ను స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 43 సంవత్సరాలకు ఇచ్చారని, ఇది భారత ప్రభుత్వం ఆయన పట్ల ప్రవర్తించిన వివక్షతకు నిదర్శనమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు ధూళిపాళ ధనుం జయ నాయుడు కొదమ గుండ్ల నగేష్ ఎమ్మార్పీఎస్ నాయ కులు ఇంజ మూరి మల్లయ్య దోరే పల్లి వెంకటేశ్వర్లు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను డి వై ఎఫ్ ఐ నాయకులు ఎడ్ల సైదులు ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్, జెమిని గుర్రం ఏసు సిరికొండ రామకృష్ణ పాల్గొన్నారు.

మోతే : అంబేద్కర్ వ్యక్తిగా శక్తి అని హుజూర్‌నగర్ విద్యుత్ డిఈ నిమ్మ వెంకట కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేసరి సంతోష్ రెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రంలో పాటు నామవరం గ్రామంలో అంబేద్కర్ 133వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మ వెంకటకృష్ణయ్య నామవరం గ్రామంలో పాల్గొని మాట్లాడు తూ అట్టడుగు వర్గాల జాతులు సామాజికంగా రాజకీయంగా ఎదుగుతున్నారంటే అంబేద్కర్ చలవేనన్నారు . ఈ సందర్భంగా స్థానిక వైబివైసి వారి ఆధ్వర్యంలో ఈనెల 7 నుండి 13వరకు నిర్వహించిన టెన్నిస్



మోతే....

బాల్ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు .ప్రథమ బహుమతి నిమ్మ గురవయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకట కృష్ణయ్య సూర్యాపేట ఎస్ సి సి వారికి 20 వేల రూపాయలు ద్వితీయ బహుమతి వాస రాణి జ్ఞాపకార్థం వాసా శ్రీనివాస్ 15 వేల రూపాయలు సూర్యాపేట జై భీమ్ టీంకు అందజేశారు మూడో బహుమతి గంధ మల్ల పాపయ్య జ్ఞాపకార్థం దాతలు గంధ మల్ల శీను రాములు 10000 అందజేశారు నాలుగో బహుమతి నామవరం గ్రామానికి చెందిన క్రీడాకారులకు 7,000 అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఐ కామల్ల కోటయ్య స్థానిక ఎంపిటిసి దైద పున్నమ్మ మాజీ సర్పంచి తండు యాదమ్మ మల్సూరు మాజీ ఎంపీటీసీ జానకమ్మ శ్రీనివాస్ నిమ్మ పవన్ ఆనంద కిషోర్ వాస శీను నిమ్మ బిక్షం సందీప్ గంధ మల్ల శ్రీను రాములు పాల్గొన్నారు.

నల్లగొండడెస్క్: రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోస నబోయిన హుస్సేన్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సంద ర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో సీపీఐఎం కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు సిద్దిల వెంకటయ్య, సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చందాల బిక్షం, పినపురెడ్డి వెంకట్‌రెడ్డి, చిన్నం చిన్న సాయిలు, నాగరాజు, సైదులు, సాయి లక్ష్మణ్ పాల్గొన్నారు.

నల్లగొండడెస్క్ : అణగారిన వర్గాల గుండెచప్పుడు అంబేద్కర్ అని మేళ్లచెర్వు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వట్టెపు సైదులు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు గుండు సైదులు బాణావత్ నాగేశ్వరరావు, మేడిపల్లి అశోక్, రవి, గురవయ్య, పరమేష్, లక్ష్మీనారాయణ, రాజు,



నల్లగొండడెస్క్...

వెంకయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండడెస్క్: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి కోరారు. ఆదివారం హుజూనగర్ పట్టణంలోని అమరవీరుల స్మారక భవనంలో అంబేద్కర్ 133 జయంతిని నిర్వహించారు. సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, టౌన్ కార్యవర్గ సభ్యులు తుమ్మ కొమ్మ యోన, రేపాకుల మురళి, జక్కుల



కోదాడరూరల్....

వెంకటేశ్వర్లు, చిన్నం వీరమల్లు, వెంకట్ రెడ్డి, శ్రీను, శీలం వెంకన్న, మీసాల వీరబాబు, పాశం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలవేసి మీ నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, కార్మికులు లింగయ్య, సతీష్, రామారావు, వెంకటేశ్వర్లు, వెంకన్న, సైదులు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ, మండల పరిధిలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణం మసీద్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పోలేపాక పెంటయ్య పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే తొగర్రాయి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ అమరనేని వెంకటేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని ఎంపీడీఓ వివి రామచంద్రరావు, ఎంపీఓ పాండురంగన్న ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గ్రంథాలయంలో జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు సీఐ రాముని ఘనంగా సన్మానించారు. పట్టణ మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆజాద్ నగర్‌లోని మాలపల్లిలోగల అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గంధం పాండు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హుజూర్నగర్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. పట్టణంలోని స్థానిక కోర్టు ఆవరణలో అంబేద్కర్ జయంతి వేడుకలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి ఆయన చిత్ర పఠానికి పులా మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కర్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండలంలో వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో తెలంగాణ వికాస సమితి జిల్లా అధ్యక్షులు, మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కత్తి ఉపేందర్, యడవల్లి మధుబాబు, మాతంగి అరవిందు, గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్, హుస్సేన్, సుధాకర్, భగత్ సింగ్, మల్లేపల్లి రామయ్య సీపీఐ(ఎం) నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, వేణు, ఎరకలి సైదయ్య, చంద్రశేఖర్, మల్లేపల్లి వీరభద్రం, జడ వీరయ్య, రామినేని రామనరసయ్య, మాతంగి వెంకన్న, ధనలక్ష్మి, జయమ్మ, మంగమ్మ, రంగమ్మ, సరోజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని ఇందిరా భవన్‌లో మరియు అంబేద్కర్ విగ్రహం వద్ద ఐఎన్‌టియుసి మరియు ఇతర సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ బెల్లంకొండ గురువయ్య మేళ్లచెరువు ముక్కంటి రామ్మూర్తి చింతకాయల రాము వల్లపిదాసు రాజు చప్పిడి సావిత్రి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం: అంబెద్కర్ జయంతి సందర్భంగా.. మండల కేంద్రంలోని అంబెద్కర్ కాంస్య విగ్రహానికి ఎస్సై సైదిరెడ్డి పూలమాలలు వేశారు. అనంతరం పేదలకు, వృద్దులకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జే శ్రీనివాస రావు, అంబెద్కర్ యువజన సంగం అధ్యక్షుడు ఎం.కోటయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు బాలచంద్రుడు, సైదులు, విహెచ్పిఎస్ నాయకులు చిలక నాగేశ్వరరావు, అఖిల భారత రాష్ట్ర మహిళ కార్యవర్గ సభ్యులు వి సృజన, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి,



మునగాల....

షేక్ మబ్బులు, రంగాచారి, యేసు, పిచ్చయ్య, సురేందర్, రవి, ప్రభాకర్, శ్రీను, రామారావు, సంపత్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

మునగాల: అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని కొక్కిరేణిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ తాహశీల్దారు కార్యాలయంలో సిఇఓ శిరీష, ఎంపిడిఓ రమేష్ దీన దయాల్, తాహశీల్దారు వలిగొండ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాధారెడ్డి, జగ న్నాథపురంలో సీపీఐ(ఎం) నాయకులు వీరబోయిన వెంకన్న, ఎస్ కె సైదా, కాజాబీ, పలువురు నాయకులు పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చిలుకూరు: మండలంలోని 17 గ్రామాలలో మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాల అలంకరణ చేసి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ లాంటి మహా వ్యక్తికి ఎన్ని జయంతులు చేసుకున్నా తక్కువే అన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

- కొనుగోలు ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు పంపాలి
- దళారుల పై నిఘా....జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక దూరాజుపల్లి నవరత్న రైస్ మిల్లు, రామకోటి తండాలో మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం మాట్లాడారు. జిల్లాలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎక్కువగా వస్తుందని ఇప్పటికే ఆదిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు అధైర్య పడవద్దని ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. అన్ని కేంద్రాల్లో ఇప్పటికే మండల స్థాయి అధికారులు అలాగే ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత రైతు వివరాలు టాబ్ ఎంట్రీ లో నమోదు చేసి తదుపరి ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లులకు సత్వరమే వంపించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 16133.840 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని పేర్కొన్నారు. నాలుగు రోజులు సెలవులు ఉన్నప్పటికీ కూడా జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. మిల్లరు ధాన్యం లోడ్ వెంటనే దిగుమతి చేసుకోవాలని ఇబ్బందులు కల్గించవద్దని సూచించారు. అలాగే అన్ని కేంద్రాల్లో రైతులు తెచ్చే ధాన్యం తేమశాతం 17 కి మించకుండా ఉండేలా చూడాలని కోరారు. మెప్మా కేంద్రం లోని ధాన్యం తేమ శాతం పరిశీలించారు. అదేవిదంగా రైతులు నేరుగా మిల్లర్లకు ధాన్యం అమ్మిన మద్దతు ధర వచ్చేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే దళారులనుండి రైతులకు ఇబ్బంది ఉంటే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అన్ని కేంద్రాల్లో తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఎక్కడ కూడా హమాలీలు, గన్ని సంచులు కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సీఎంఆర్ రైస్ సత్వమే అందించాలి

జిల్లాలో 2023-24 సంవత్సరం ఖరీఫ్ సీఎంఆర్ రైస్ మిల్లర్లు సత్వరమే అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. 64 మిల్లల నుండి సీఎంఆర్ రైస్ ఎఫ్‌సిఐ అందచేయలసి ఉన్నదని వెంటనే అందించాలని మిల్లర్లను ఆదేశించారు. సి.ఎం.ఆర్. రైస్ స్టోరేజి కై మిర్యాలగూడెం అలాగే కోదాడ కు సంబంధించి ఖమ్మం లో సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ మోహన్ బాబు, డీఎంఓ నాగేశ్వర శర్మ, మెప్మా, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే...
సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి



నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ ను భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడారు.కార్మికుల కోసం,రైతుల కోసం,వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే పేద ప్రజల అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మద్దతు ధర అందించలేకపోయారని,రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి,వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించి రైతులను కూలీలుగా, కార్మికులుగా మార్చిన చరిత్ర బిజెపి ది అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. బిజెపి పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని వెంటనే వాటిని నియంత్రించాలని అన్నారు.నోట్ల రద్దుతో నల్ల డబ్బును బయటకు తీసి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు జమ చేస్తామని చెప్పిన బిజెపి అవినీతికి చట్టబద్ధత కలిగించిందన్నారు. ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో 1600 కోట్ల అవినీతి జరిగితే అందులో ఎనిమిది వందల కోట్లు బిజెపికి చేరాయని తెలిపారు. బాండ్స్ చట్ట విరుద్ధమని సీపీఐ(ఎం) పోరాటంతో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం వల్ల అవినీతి బయటకు వచ్చిందన్నారు.నియంతృత్వంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్లను పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల, కష్టజీవుల తరపున నీతి నిజాయితీతో పోరాడుతూ, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడానికి సీపీఐ(ఎం) నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. చట్టసభల్లో అందరూ ధనవంతులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు,కార్పొరేట్ శక్తులే ఉంటున్నాయని, వారు ధనవంతుల కోసమే పని చేస్తారని, పేదలు, కార్మికులు, కర్షకుల కోసం మాట్లాడే నాయకుడు మన జహంగీర్ అని,కావున రాజకీయాలకు అతీతంగా అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,జోగునూరి దేవరాజ్, జాజుగళ్ళ ముత్తయ్య, యాదగిరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సీఐటీయూ నుండి మామిడి సుందరయ్య బహిష్కరణ



నవతెలంగాణ-సూర్యాపేట

సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యునిగా కార్యకలాపాలకు దూరంగా ఉంటూ,సంఘం బలహీన పడే విధంగా సోషల్ మీడియాలో నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న మామిడి సుందరయ్యను రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సంఘం నుండి బహిష్కరిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎం. రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షు రాలు చెరుకు యాక లక్ష్మీలు తెలిపారు. ఆదివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత కొంతకాలంగా మామిడి సుందరయ్య పట్టణంలో సీఐటీయూ నిర్మాణ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ సంఘాన్ని బలహీన పర్చే చర్యలకు పాల్పడుతున్నాడని వారు పేర్కొన్నారు. తప్పుడు ధోరణులను సరి చేసుకొమ్మని పలు మార్లు చెప్పినా అతనిలో మార్పులు రాక పోవడం తో సీఐటీయూ నుండి బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. ఇక నుండీ అతనికి సీఐటీయూ తో ఎ లాంటి సంబంధం లేదన్నారు.

నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో
కూలీలకు 200 రోజుల ఉపాధి పనులు కల్పించాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-నేరేడుచర్ల



నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో సాగర్ జలాలు రాకపోవడంతో 30శాతం మాత్రమే వరి పొలాలు నాట్లు పెట్టారని,దీంతో పనులు లేక వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగర్ జలాలు రాకపోవడంతో అక్కడక్కడ బోర్లు, బావులు ఉన్న దగ్గరే వరి పంటను సాగు చేశారన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులు లేకపోవడంతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు ప్రతి కుటుంబానికి ఉపాధి పని కల్పించి కూలీలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అల్వాల శ్రీధర్, బూడిగ ధనుంజయ్ గౌడ్, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు సిరికొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏపీ సీఎంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై దాడి చేయడం సిగ్గుచేటని ఆయనపై దాడి చేసిన వారిపై చట్ట పరంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాములరామిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అనుచరులే దాడి చేసి గాయపరిచారని ఆయన ఆరోపించారు ప్రజల్లో జగన్మోహన్ రెడ్డికి పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేని అల్లరి మూకలతో దాడి చేయించారన్నారు. టిడిపి నేతలు ఎన్ని కుట్రలు చేసిన అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా చూసుకుంటూ లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి పనులు చేస్తున్న పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నజగన్ ని వచ్చే ఎన్నికల్లో ఓడించడం ఎవరి సాధ్యం కాదన్నారు ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదన్నారు నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపించి దోషులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రవాణా చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డును డిస్ట్రిక్ సివిల్ సప్లై అధికారి. మోహన్ బాబు మరియు డిస్ట్రిక్ మార్కెట్ అధికారి నాగేశ్వర శర్మ మరియు ఆర్డీవో వేణు మాధవ్, తిరుమలగిరి తాసిల్దార్ సుధాలు మార్కెట్ యార్డ్‌ను ఆకస్మికంగా సందర్శించి కమిషన్ & కొనుగోలుదారులకు ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి కొన్న ధాన్యం ను త్వరగా రవాణా చేయాలని కార్యదర్శి శ్రీధర్ కు సూచనలు అందించారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
3
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

కొల్లూరులో సీపీఐ పల్లెనిద్ర

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో శనివారం రాత్రి దళితవాడలో దళిత కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా, మండల కమిటీ ఆధ్వర్యంలో పల్లనిద్ర నిర్వహించారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల లింగస్వామి పాల్గొని మాట్లాడారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ దళితవాడలో పల్లెనిద్ర సమస్యల పరిష్కారము కొరకు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి థెడు ఆంజనేయులు, ఇంజయ్, హేమలత, జాతపాక శేఖర్, నరసింహులు, గొట్టిపాముల శ్రీనివాసరావు, గాదపాక కిష్టయ్య , బొడ్డు ఆంజనేయులు, ఆశమ్మ తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 జయంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ పార్టీ బృందం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న క్యామా మల్లేష్

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి గ్రామంలో శని ఆదివారాల్లో బొడ్రాయి పండుగ మూడు సంవత్సరాల వేడుకల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేష్ పాల్గొని పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్యలు స్వాగతం పలికి ఆహ్వానించారు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, జనగాం పాండు, మల్లికార్జున్, ఏవి కిరణ్ కుమార్ బిఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

- కలెక్టర్ హనుమంత్ కె. జెండాగే

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

ధాన్యం విక్రయించేందుకుకోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండాగే అధికారులను ఆదేశించారు. ఆదివారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ తో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కు రైతులు తెచ్చిన ధాన్యాన్ని వరుసక్రమంగా, మ్యాచరు వచ్చిన వాటిని కొనుగోలు చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబోసి తాలు లేకుండా మార్కెట్ సెంటర్ కు తీసుకురావాలని ఆయన తెలిపారు. కలెక్టర్ల వెంట డిఆర్ డిఓ కృష్ణన్



ఆత్మకూర్(ఎం)..

డిఎవో సబిత డిఎం సివిల్ సప్లై గోపికృష్ణ డీఎస్ఓ శ్రీనివాస్ డిపిఎం సునీల్ రెడ్డి ఏవో సుజాత ఏపియం పకీరయ్య సీసీలు వెంకన్న, భాస్కర్ ఏఈఓలు మనీషా, సరిత, ఏఎంసి మార్కెట్ సూపర్వైజర్ శివకుమార్ వివోఏ శిరీష రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: వరి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటానని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండాకే అన్నారు. ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో ఆదివారం వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. దళారులను రైతులని నమ్మి మోసపోవద్దు అన్నారు. వడ్ల కొనుగోలు లో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. వానకాలం వచ్చిన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు రైతులకు చేయాలని సూచించారు. రైతులు మార్కెట్లో పలు సమస్యలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మార్కెట్లో సిసి రోడ్లు లేవని, పరదాలు కిరాయిలకు తెచ్చి వడ్లు ఆరబోయాల్సి వస్తుందని, మార్కెట్ వారు ఇచ్చే పరదాలు సరిపోవడంలేదని రైతులు కలెక్టర్ ముందు వాపోయారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్



ఆలేరుటౌన్..

బెన్షలోము, ఆర్డీవో అమరేందర్, డిఆర్డిఓ, పి వెంకటేశ్వరరావు, సివిల్ సప్లై అధికారి గోపికృష్ణ, డిసిఓ బిఎస్ఎల్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ పద్మజ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, దీప్తి, ఎఈవోలు శివ, శాలిని, పి ఏసీఎస్ మేనేజర్ మధు, ఎఫ్‌సిఓ పాల్గొన్నారు.

జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి
- కొత్తగూడెంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు దోనూరు నర్సిరెడ్డి కోరారు. ఆదివారం నిర్వహించిన కొత్తగూడెం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. జహంగీర్ గత 35 ఏళ్లుగా పార్టీ లో నిస్వార్థంగా పనిచేస్తూ అనునిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నట్లు గుర్తు చేశారు. చట్టసభల్లో వామపక్షాల అభ్యర్థులు లేకపోతే రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడుతుందన్నారు. కొత్తగూడెం గ్రామం నుంచి సీపీఐ(ఎం)కె అత్యధిక ఓట్లు పోలవ్వాలని సూచించారు. అందుకు కార్యకర్త పకడ్బందీగా పనిచేయాలన్నారు. పది ఏండ్లుగా దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద బీజేపీ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేస్తుందన్నారు. ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై ఈడి ఐటి సిబిఐ వంటి సంస్థలతో దాడులు చేయిస్తూ ప్రజా హక్కులను హరిస్తుందన్నారు. అనంతరం కొత్తగూడెం గ్రామంలో జహంగీర్ గెలుపు ను కాంక్షిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటి మండల కన్వీనర్ రాచకొండ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు దోనూర్ బుచ్చి రెడ్డి, శాఖ కార్యదర్శి నరసింహ, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి, నాయకులు ఉడుత గాలయ్య, రాచకొండ నరసింహ, దాసరి గాలయ్య, సుర్కంటి పాపిరెడ్డి, దోనూరు భాస్కర్ రెడ్డి, గణం సత్తయ్య అనంతల నరసింహ, సిర్పంగి అంజయ్య, బజారు, అల్లం దేవి చెరువు బిక్షపతి, కొమ్ము మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతి కోసం పోరాడే జహంగీర్‌ని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య

నవతెలంగాణ-వలిగొండ రూరల్



పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ ని పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్‌లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గోకారం గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 35 సంవత్సరాలనుండి నుండి ప్రజా జీవితంలో ఉండి నిరంతరం పేదల సమస్యల మీద పోరాడే,పేదల అభివృద్ధి తన జీవితంగా భావిస్తున్న ఎండీ జహంగీర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) శాఖ కార్యదర్శి కవిడే సురేష్, నాయకులు గంజి శ్రీను, రావుల ఈశ్వరయ్య, నల్లగంటి ముత్యాలు, ఆనగంటి కనకయ్య గణేష్, నారి రమేష్, యాదయ్య, పరమేష్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-బీబీనగర్



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు తుపెల్లి కొండల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుల గూడూరు మహిపాల్ రెడ్డి తోపాటు 50 మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆయన నివాస గృహంలో వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫోట్బోళ్ళ శ్యామ్ గౌడ్, పింగల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, నాయకులు గణేష్, ప్రకాష్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, లింగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జార్జి వారసత్వంతో పోరాడుదాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఉస్మానియా అరుణతార ప్రగతిశీల ఉద్యమ కెరటం పీడీఎస్‌యూ సంస్థాపకుడు జార్జిరెడ్డి ఉద్యమ స్ఫూర్తితో నేడు దేశంలో మోడీ షా కొనసాగిస్తున్న మత విద్వేష విధానాలను ఎదిరించాలని పివైఎల్ జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్, పిడిఎస్‌యూ జిల్లా నాయకులు రాచకొండ ఉదయ్ పిలుపునిచ్చారు. జార్జి అమరత్వానికి 52 ఏళ్ల సందర్భంగా జార్జిరెడ్డి వర్ధంతిని ఆలేరు పట్టణంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్, ఉదయ్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి.తిరుమల్, వేలందర్, అక్షయ్, శివాజీ, అభిషేక్, గౌతమ్, రాకేష్, శివమణి, ప్రవీణ్, గంటా రాజు, జి.చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామలింగేశ్వర కల్యాణం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ పార్వతీసమేత శ్రీ పంచముఖ రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం గవ్యాంత పూజలు, రుద్ర హెూమం, శ్రీ సూక్తహెూమం, మహా పూర్ణాహుతి, శ్రీ పార్వతీ సమేత శ్రీ పంచముఖ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణమహెూత్సవం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం వడ్డగాని వెంకట్-సోని దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత భూపాల్ గౌడ్ పద్మ దంపతులు, అర్చక సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు

- కారణాలు ప్రకటించని అధికారులు
- రంగంలోకి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని సుమారు 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. మొదట కడుపునొప్పిగా చెప్పిన విద్యార్థులు వెంటనే విరోచనాలు వాంతులు చేసుకున్నారు. ఒక్కరు ఇద్దరూ ఇలా 20 మందికి అస్వస్థకు గురయ్యారు. కృష్ణ ప్రశాంతుల ఆరోగ్య పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో ఉప్పల్లోనే మిరాకిల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం కృష్ణ ఆరోగ్య పరిస్థితి నిలబడగా ఉండగా ప్రశాంత్ పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో వారు హైదరాబాదులోని జూబ్లీహిల్స్ రెయిన్బో వైద్యశాలకు తరలించారు. అతను ఐసీయూలో వైద్య సేవలు పొందుతున్నారు. అసలు ఎంతమంది విద్యార్థులు అనే సంఖ్యను బయటికి పొక్కనీయకుండా సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు.

దిద్దుబాటు చర్యలు..

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ హైదరాబాద్ వారు భువనగిరి గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థుల అస్వస్థ వార్తలకు సంబంధించిన వివరణ ప్రకటనను ఆదివారం విడుదల చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఈ నెల 12, 13 తేదీలలో కొందరు విద్యార్థులు విరోచనాలై అస్వస్థతకి లోనయ్యారని తెలిపారు. గురుకుల ప్రిన్సిపాల్ సిబ్బంది విద్యార్థులు అందర్నీ భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి అవసరమైన వైద్యాన్ని అందించినట్లు వారు వివరించారు. ఇందులో ఆరో తరగతికి చెందిన ఇద్దరు విద్యార్థుల (ప్రశాంత్, కృష్ణ) ఆరోగ్య పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో వారిని ఉప్పల్‌లోని 'మిరాకిల్' ఆసుపత్రికి తీసుకవచ్చి తక్షణ వైద్య సహాయాన్ని అందించారు. వీరిలో కృష్ణ అనే విద్యార్థి ఆరోగ్య స్థితి క్రమంగా మెరుగు పడుతుండగా అదే ఆసుపత్రిలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు.



ప్రశాంత్ అనే మరో విద్యార్థి ఆరోగ్య పరిస్థితి గుండెకు సంబంధించిన అనారోగ్య కారణంగా అదుపులోకి రాకపోవడంతో వైద్యుల సూచన మేరకు మరింత మెరుగైన వైద్యాన్ని అందించడానికి హైదరాబాద్‌లోని జూబ్లిహిల్స్ 'రెయిన్‌బో' ఆసుపత్రికి తరలించి వెంటిలేటర్‌పై ఉంచినట్టు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి విచారణ చేసి నివేదిక సమర్పించటానికి సంస్థ జాయింట్ సెక్రటరీ అనంతలక్ష్మి ఆధ్వర్యంలో 'పెనేషియా' ఓఎస్‌డి ప్రశాంతి మరియు విజిలెన్స్ ఆఫీసర్ హుసేన్‌తో ఒక విచారణ కమిటీని సంస్థ నియమించింది. నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

మెరుగైన వైద్యం, పౌష్టికాహారం అందించాలి: భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అస్వస్థకు గురైన విద్యార్థులందరికీ మెరుగైన వైద్యం అందించాలన్నారు. విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించాలని భువనగిరి పార్లమెంటు విజ్ఞప్తి చేశారు. నీటి ట్యాంకులను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కలుషిత ఆహారం కారణాలను ప్రభుత్వ అధికారులు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని వారికి వడదెబ్బ తగలకుండా నీడ పట్టున ఉండేవిధంగా వారికి సౌకర్యాలు కల్పించాలన్నారు. వాంతులు విరోచనాలు కలగకుండా అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు.

భారతదేశానికి అంబేద్కర్ అంతులేని కీర్తిని తెచ్చారు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు

నవతెలంగాణ-భువనగిరి

అంబేద్కర్ రాజ్యాంగ రచనలు వారు చేసిన కృషి ప్రపంచ మేథావిగా వెలుగొంది భారతదేశానికి అంతులేని కీర్తిని తెచ్చారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు తెలిపారు. ఆదివారం బిఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ, జిల్లా విద్యాశాఖ, జిల్లా ఎస్సీ షెడ్యూలు శాఖ రోటరీ



భువనగిరి..

క్లబ్ భువనగిరి సంయుక్త ఆధ్వర్యంలో భారత రాజ్యాంగము ప్రాథమిక హక్కులు, విధులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి అంశాలపై న్యాయవిదాన సదస్సును జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు అదరపు సీనియర్ సివిల్ జడ్జ్ కార్యదర్శి దశరథ రామయ్యలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి సంఘంలో అసమానతలు పోయినప్పుడే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి కె. దశరథ రామయ్య మాట్లాడారు. భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి. హరినాథ్, ఉపాధ్యక్షులు కె. జయ, జిల్లా విద్యాశాఖధికారి నారాయణ రెడ్డి, ఎస్‌సిడిఒ జైపాల్ రెడ్డిలు మాట్లాడారు. అనంతరం ఎస్‌సి హాస్టల్ విద్యార్థులకు, స్టడీ సర్కిల్ విద్యార్థులకు భారత రాజ్యాంగ పుస్తకాలను రోటరీ క్లబ్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, కార్యదర్శి ఆగేశ్వర్ రావు మరియు సభ్యులు అశోక్, లక్షయ్యలు అందచేశారు. కార్యక్రమములో జిల్లా ప్రభుత్వ న్యాయవాది నాగారం అంజయ్య, న్యాయవాదుల సంఘం కార్యదర్శి కె. కృష్ణ, కోశాధికారి శివకిరణ్ మరియు సభ్యులు, న్యాయ సహాయ కార్యాలయం న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్. జైపాల్, జి. శంకర్ మరియు భువనగిరి కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే.. జిల్లా కేంద్రంలో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా భీమ్ యాత్ర నిర్వహించారు. స్థానిక ఇందిరానగర్‌లో 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక మరియు మహిళలు మహనీయుల విగ్రహాలకు మంగళహారతులు బట్టి నీరంజనం పలికారు. ఈ కార్యక్రమంలో బట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, దొనకొండ రాములు, కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ , పడిగల రేణుక ప్రదీప్,బండారు రవివర్ధన్, సురుపంగ శివలింగం, కార్తాల శ్రీనివాస్, ఇటుకల దేవేందర్, బర్రె నరేష్,దర్గాయి హరి ప్రసాద్, నాగారం శంకర్, కుతాడి సురేష్,వనం రాజు ముత్యాల జలందర్, పల్లెర్ల రాజు, గ్యాస్ చిన్న, బర్రె ప్రమీల, కర్నాల సుదర్శన్,మైలారం వెంకటేష్ , ఎర్ర మహేష్, బసాని మహేందర్ , బుగ్గ మైసయ్య,బండారు అశోక్, వర్ధన్,నల్ల కృష్ణ, పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకై ఉద్యమిద్దాం: జహంగీర్

అంబేద్కర్ స్ఫూర్తితో భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని, ఈ ఎన్నికల్లో మతోన్మాద మనువాద బిజెపిని ఓడించి సీపీఐ(ఎం)ను గెలిపించాలని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి, జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ పిలుపు నిచ్చినారు. ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళు



భువనగిరి..

లర్పించి మాట్లాడారు. కులం పునాదులపై జాతిని గాని నీతిని గాని నిర్మించలేమన్నారు. కుల ఆధారిత సమాజాన్ని కూలదోసి అసమానతలు లేని సమాజాన్ని స్థాపించాలనే లక్ష్య సాధన కొరకు ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాడాడన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం సమరశీలంగా పనిచేస్తున్న తనని ఈ ఎన్నికల్లో గెలిపించాలని జహంగీర్ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనకంటి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మ, మాయ కృష్ణ పాల్గొన్నారు.

జై భీమ్ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

పట్టణంలో నిర్వహించిన జైభీమ్ యాత్రలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భారత



చౌటుప్పల్ రూరల్

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై ఉండాలన్నారు.

అలాగే జై భీం యాత్రలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మరియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల క్రిష్ణ, అబ్దుల్లాపురం వెంకటేష్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామా మల్లేశం, బిజెపి నరసయ్య గౌడ్ వేరువేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వీరితో పాటు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, దళిత బీసీ నాయకులు పలువురు పాల్గొన్నారు. అనతరం జానపద కళాకారుల ఆధ్వర్యంలో పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరకాల రమేష్, బుచ్చల ప్రవీణ్, గోపే రాజు, కరకాల మల్లేష్, కరకాల శివకుమార్, మలగల చందు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని పంతంగి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం తెలంగాణ హెూమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మాట్లాడారు.

అలాగే భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోయ ఇందిరసంజీవ బూత్ అధ్యక్షులు నాటి శివ, తోర్పునూరి దయాకర్, మిర్యాల సంతోష్ బిజెపి నాయకులు పాలకూర్ల జంగయ్య గౌడ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, దిండు భాస్కర్, బాతరాజు వెంకటేష్, మిర్యాల రవి, బండ శేఖర్, అంతటి నరేష్, పల్లె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎం): అంబేద్కర్ జయంతిని ఆదివారం మండలంలోని సింగారం గ్రామంలో బిజెపి మండల శాఖ, పల్లెర్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దండోరా సంఘం జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ యువజన సంఘం మండల అధ్యక్షులు చుంచు నాగరాజు నేతాజీ యువజన మండలి సంఘం అధ్యక్షులు ప్రతి కంఠం చంతన్ రాజు, శివాజీ యూత్ అధ్యక్షులు కోరే మల్లేశం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ కుమ్మరిగుంట్ల గణేష్ బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ జడ్పిటిసి కె నరేందర్ గుప్తా మాజీ సర్పంచులు జే నగేష్, ఎన్ నరసింహారెడ్డి, జెయాదయ్య నాయకులు రాజమల్ల సత్తయ్య, ఎల్లయ్య స్వామి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని రామాజీపేటలో ఆదివారం జైబీమ్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుమల రమేష్, మాజీ వార్డు సభ్యులు



ఆత్మకూర్(ఎం)..

తొలుపునూరి సురేష్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కుండె సిద్దులు, జైబీమ్ సంఘం అధ్యక్షులు మొగిలిపాక నర్సింహులు, సభ్యులు మొగిలిపాక యాదగిరి, డిసిసిబి డైరెక్టర్ మొగిలిపాక రామచందర్, మొగిలిపాక శంకర్, మొగిలిపాక భాస్కర్, గంధమల్ల గంగయ్య, మొగిలిపాక ఉప్పలయ్య, ముక్క ఆనందం, మొగిలిపాక నర్సింహులు, కొండపురం ఆంజనేయులు, కోటగిరి నరేష్, కోటగిరి భాస్కర్, కొండపురం కృష్ణ, పుట్టల ప్రవీణ్, మొగిలిపాక భానుప్రకాష్, మొగిలిపాక కనకరాజు, మొగిలిపాక విష్ణుష్, మొగిలిపాక కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: అంబేద్కర్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో పాటూ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి భువనగిరి ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొట్టోళ్ళా శ్యామ్ గౌడ్, గోళి పింగళ్ రెడ్డి, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, మల్లగారు శ్రీనివాస్, సంధిగారి బసవయ్య,తో పాటు నాయకుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అడ్డగూడూరు: మండలం కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన అంబేద్కర్ జయంతిని ఘనంగా



అడ్డగూడూరు..

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శనాల అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, మాజీ యంపిటీసి పూలపెల్లి జనార్ధన్ రెడ్డి ,మండల కో ఆప్షన్ మెంబర్ మాథాను ఆంథోనీ, పాశం విష్ణు వాళ్ళతో పాటు బిఆర్ఎస్ మండల నాయకులు, యువకులు,కార్యకర్తలు తదితరులు బారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: పట్టణంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ మాట్లాడుతూ భారత దేశంలో అనేక జాతులు, విభిన్న వర్గాలు ఉన్నప్పటికీ గడిచిన 70 సంవత్సరాల కాలంలో భారత రాజ్యాంగం దేశం అంతటిని ఐక్యంగా నిలిపిందన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బీజేపీని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పాని పద్మ , రైతు సంఘం రాష్ట్ర నాయకులు కిషోర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, బొలగాని జయరాములు, మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్, బబ్బురి



ఆలేరుటౌన్..

పోశెట్టి, మద్దెపురం రాజు, పోతరాజు జహంగీర్, వేముల బిక్షం, మేకల భాస్కర్ రెడ్డి, బబ్బురి శ్రీనివాస్, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, చేన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు అంబేద్కర్ సెంటర్లో 57ఉపకులాల ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ 57 ఉపకులాల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు బందెల విష్ణు మదాసి కురువ, జిల్లా కార్యదర్శి బెదరకోట దుర్గేశ్వర్ మోచి, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ దర్శనం శ్రీను మాస్టిన్, నాయకులు అలిసేరి అశోక్ సమగర, అలిసిరి వెంకటేష్ సమగర తదితరులు పాల్గొన్నారు.

కొలనుపాక జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జై భీమ్ యూత్ గౌరవాధ్యక్షులు గడ్డం నాగరాజు అధ్యక్ష వహించారు. ఎంపీపీ గంధ మల్ల అశోక్, మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, బక్క రాంప్రసాద్, మోత్కూరి ఐలయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, బహుజన నాయకులు తుంగ కుమార్, టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జంగా స్వామి, గొట్టం విజయేందర్ రెడ్డి, రజక సంఘం అధ్యక్షులు మామిడాల బాల మల్లేష్, రఘుపతి రెడ్డి, భీమగోని సంతోష్ గౌడ్, గాదె సోమిరెడ్డి, పి మాధవరెడ్డి, బండపెల్లి మహేష్, గుర్రాల బాలకృష్ణ, భానుచందర్, ఆరె పాండు, బండపల్లి మహేష, సొంటెం మహేష, సొంటెం ప్రవీను, చాడరాజు పాల్గొన్నారు.

అలాగే బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పటేల్ గూడెంలో పూలమాలలు వేసి ఘనంగా మాజీ



ఆలేరుటౌన్..

ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో పటేల్ గూడెం అంబేత్కర్ కమిటీ అధ్యక్షులు గ్యార నరేష్, జిల్లా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, గ్యార సంపత్ కుమార్, లక్ష్మణ్, దీప, గ్యార అశోక్, గ్యార రాజు, బొండుగుల విల్సన్, గ్యార సోమయ్య, గ్యార బిక్షపతి,కోయ నాగరాజు, లింగాల ఆంజనేయులు, గ్యార నర్సయ్య, బొండుగుల శంషన్, గ్యార ప్రవీణ, మల్లయ్య, కాల్వ నర్సిరెడ్డి, బొండుగుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్ , కౌన్సిలర్ రాయపురం నరసింహులు, కౌన్సిల్ సభ్యులు సిస రాజేష్, ఎండి రియాజ్, నాయకుల ఆడ బాలస్వామి, జల్లి నరసింహులు, జుకంటి ఉప్పలయ్య, పాషికంటి శ్రీనివాసు, పత్తి వెంకటేష్, గిరిరాజు వెంకటయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

4
నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | ఏప్రిల్ 15 . 2024 | www.navatelangana.com

జార్జిరెడ్డి ఆశయాలను కొనసాగించాలి



నవతెలంగాణ- మోతే

ఉస్మానియా యూనివర్సిటీ మాజీ కామ్రేడ్ జార్జిరెడ్డి ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పీడీఎస్‌యురాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ విప్లవరాజు అన్నారు ఆదివారం మండల పరిధిలోని మామిల గూడెం శ్రీ వెంకటేశ్వర పాఠశాలలో జార్జిరెడ్డి 52వ వర్ధంతి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు .నివాళులర్పించిన వారిలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు వై నరేష్ ,పుల్లయ్య ,సంధ్య ,అఖిల్ ,మహేష్ ,సురేష్ ఉన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో సహపంక్తి భోజనాలు

సూర్యాపేట: డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో సామజిక వారోత్సవాల సందర్భంగా ఆదివారం స్థానిక ఎన్‌టిఆర్ కాలనీలో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు,కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. .అనంతరం జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .భారత దేశానికి రాజ్యాంగాన్ని రచించి అన్నీ వర్గాలకు హక్కులు కల్పించిన మహా వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు యాక లక్ష్మి,యస్.డబ్ల్యూ, ఎఫ్ రిజినల్ సెక్రటరీ బత్తుల సుధాకర్, బైరు శ్రీకంఠం, పోకల సైదులు, శ్రీనివాస్ , ఇంద్రయ్య, పిచ్చయ్య, సైదులు, తిరుమలయ్య, డేవిడ్, దుర్గమ్మ, మహేశ్వరి, కీర్తన, బేబీ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యం

- తెలంగాణలో బజీఆర్ఎస్ దుకాణం బంద్
- కిరణ్ కుమార్ రెడ్డి వెనుక కోమటిరెడి బ్రదర్స్ అండ
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



నవతెలంగాణ-తిరుమలగిరి

చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు తథ్యమని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండలకేంద్రంలో నిర్వహించారు.. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి టీపీసీసి సీనియర్ ఉపాధ్యక్షులు రామ్‌రెడ్డి దామోదర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామాల కిరణ్ కుమార్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యులు సరొత్తంరెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మనందరి ఆశా కిరణం యువకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అని, మన స్థానికుడు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి అని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా అసెంబ్లీ ఎలక్షన్ ముందు కెసిఆర్‌ను గద్దె దింపుతామని చెప్పిన విధంగానే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సహకారంతో గద్దె దించినామన్నారు. ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ లక్షల కోట్లు దోచుకుతిని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని, బిజెపి పార్టీ ఇక లేవదని అన్నారు. కిరాయి ఇంట్లో ఉన్న జగదీష్ రెడ్డి నాగారంలో పెద్దకోట ఎలా కట్టిండని శంషాబాద్‌లో 100 ఎకరాలతో ఫామ్ హౌస్ ఎలా కట్టిండని, దామోదర్ రెడ్డికి ఎదురు నిలిచే ధైర్యం లేదు జగదీష్ రెడ్డికి అన్నారు. మరో 20 ఏండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. చామల కుమార్‌రెడ్డి ఒక్కడు కాదు ఆయన వెనక దామోదర్ రెడ్డి కోమటిరెడ్డి బ్రదర్స్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలందరు ఉన్నారన్నారు. 1ఈనెల 21న పెద్ద ఎత్తున భువనగిరిలో కిరణ్ కుమార్ రెడ్డి గారు నామినేషన్ వేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వస్తున్నారని తెలిపారు.మాజీ మంత్రివర్యులు టీపీసీసి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.....భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిరణ్ కుమార్‌రెడ్డి చాల అదృష్టవంతుడని, యువ నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ....ఆదరించి గెలిపిస్తే 5 ఏళ్లు సేవ చేస్తానని కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకులు కష్టపడి గెలుపు దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల లక్ష్మి, సూర్యాపేట డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షులు యోగానంద చార్యులు, గుడిపాటి నరసయ్య, తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ శ్రీమతి శాగంటి అనసూర్య రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శిమల్లు లక్ష్మి



నవతెలంగాణ-నూతనకల్

భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర, రాజ్యాంగంగా నిర్మించుకోవ దానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని కాపాడుకో వాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రగల్బాలు పలుకుతోంది మత తత్వ పార్టీని మనువాదాన్ని ఓడించి, ప్రశ్నించే గొంతుక ఉద్యమ పార్టీ అయిన సీపీఐ(ఎం) అభ్యర్థి జాహంగీర్ ను గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, కార్యకర్తలు కూసు సైదులు బొజ్జ శ్రీను, తోట్ల అచ్చయ్య లింగయ్య,కామ పరమేష్ తిరుమలేష్ పోలేపక శ్రీను వార్డు మెంబర్ బత్తుల శ్రీను, గజ్జల శ్రీనివాస్ రెడ్డి కట్ట నర్సిరెడ్డి జటంగి లింగయ్య శివారెడ్డి బాలకృష్ణ నరేష్ శ్రీకాంత్ ఉప్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటులో ప్రశ్నించే కమ్యూనిస్టులు ఉండాలి

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటి సభ్యులు పెంటయ్య



నవతెలంగాణ-రామన్నపేట

పేద ప్రజల సంక్షేమం కోసం నిస్వార్థంగా ప్రశ్నించే కమ్యూనిస్టులను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చట్టసభల్లోకి పంపించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటి సభ్యులు పెంటయ్య కోరారు. ఆదివారం మండలంలోని కొమ్మాయి గూడం, వెల్లంకి, శోభనాద్రిపురం గ్రామాల్లో పార్లమెంటు సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉంటే ప్రజల సమస్యలపై పోరాడతారని అన్నారు. బీజేపి రాజ్యాంగ విలువల్ని ధ్వంసం చేస్తూ ప్రజల్లో వైషమ్యాలు సృష్టిస్తుందన్నారు. కార్పోరేట్లకు ఎర్ర తివాచీ పరుస్తూ దేశ సంపదను దోసుకుతింటుందని ఆయన ఆరోపించారు. బీజేపియేతర ప్రభుత్వాలపై ఇడి, సీబీఐ వంటి సంస్థలను ప్రయోగించి భయ బ్రాంతుల సృష్టించి, జైళ్ళలో పెడుతున్నారని విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి అనేక మంది రైతుల మరణాలకు కారణమైనదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే బిజెపి ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి యండి జహంగిర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శివర్గసభ్యులు కూరెళ్ళ నర్సింహచారి, యండి రషీద్, ఎర్ర కాటమయ్య, ఆవనగంటి నగేష్, గోగు లింగస్వామి, శానగొండ వెంకటేశ్వర్లు, ప్రశాంత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రూ.9 కోట్ల 17 లక్షలలా94 వేలు స్వాధీనం

- ఎస్పీ చందనా దీప్తి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో బాగంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ఠమైన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆదివారం పేర్కొన్నారు. ఎన్నికలు నేపథ్యంలో అంతరాష్ట్ర సరిహద్దు వెంటనిఘా ఉంచామని, సరిహద్దు వెంట, వాడపల్లి, అడవిదేవులపల్లి టెయిల్ పాండ్, నాగార్జున సాగర్ అంతరాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అక్రమ రవాణా అడ్డుకుంటున్నమని వివరించారు. ఆంధ్రా రాష్ట్ర అధికారులతో సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. అలాగే అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లకు అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్‌లు ఎన్.హెచ్ 65 పై కేతపల్లిటోల్ ప్లాజా, చిట్యాల పోలీసుస్టేషన్ వట్టిమర్తి వద్ద,మాల్ వద్ద,డిండి పోలీసు స్టేషన్ పరిదిలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పారామిలిటరీ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన అధికారుల సహాయంతో జిల్లా అంతటా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా రూ.2 కోట్ల 70 లక్ష నగదు, రూ.23 లక్షల 10 వేల విలువ గల మద్యం, రూ.22 వేల విలువగల గంజాయి, రూ.5 కోట్ల 73 లక్షల విలువగల ఆభరణాలు, రూ.51 లక్షల 62 వేల విలువగల ఇతర వస్తువులు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం రూ.9 కోట్ల 17 లక్షల 94 వేల సీజ్ చేసినట్టు తెలిపారు.

అవినీతి కార్యకలాపాలకు పాల్పడితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం చర్యలు

పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో నామినేషన్ సమయంలో రాజకీయ పార్టీలు అభ్యర్థులు మరియు ఎవరైనా అవినీతి కార్యకలాపాలకు పాల్పడితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం నేరం అని ఎస్పీ చందనాదీప్తి ఆదివారం తెలిపారు. ఒక అభ్యర్థి ఎన్నికల్లో పోటీ చేయడానికి లేదా నిలబడకుండా మనేయడానికి, లేదా (తన అభ్యర్థిత్వం) ఉపసంహరించు కోవడానికి లేదా ఉపసంహరించుకోకుండ కొనసాగడానికి లేదా అభ్యర్థి గా వైదొలగడానికి ఏదైనా కానుక ఇవ్వడం లేదా కానుక పొందటం, నామినేషన్ ఉపసంహరణకు, ఉపసంహరణ మనివేయడానికి చేసే అవినీతి కార్యకలాపాలకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం IPC సెక్షన్ 188, 171B r/w 171E, 120(B), ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 123(1) మరియు ఇతర చట్టాల ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేయబడతాయి అని అన్నారు.

ప్రజా గొంతుక జహంగీర్‌ని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపు



నవ తెలంగాణ - మద్దిరాల

ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న ప్రజాగొంతుకైన సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీజిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో గోరెంట్ల మాజీ ఎంపిటిసి పాల్వాయి కవిత అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలనలో పేదలపై భారాలు మోపుతూ అంబానీ, అదానీ,లాంటి వారికి రాయితీలు కల్పించిందన్నారు.పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టానికి తూట్లు బోడుస్తూ నిధులు నిలిపివేసిందన్నారు. నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పార్లమెంటులో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తారని తెలిపారు. ఈ సమావేశంలోఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, మండల కమిటీ సభ్యులు పోలోజు సైదులు, నారాయణ, మల్లారెడ్డి, నాగయ్య, బ్రహ్మయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం వహించిన ఏనుగు నరసింహారెడ్డి కవిత్వం



నవతెలంగాణ -నల్లగొండ టౌన్

తెలుగు సాహిత్యంలో వచన కవిత్వం పద్యం మినీ కవిత్వం రుబాయిలు, కథ, నవల, విమర్శ, పరిశోధన వంటి అనేక ప్రక్రియల్లో సాహితీ సృజన చేసి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన ఏనుగు నరసింహారెడ్డి ప్రజా పక్షం వహించే కవిత్వం రాస్తున్నారని ప్రముఖ సాహితీవేత్త సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నరసింహారెడ్డి సాహిత్యం పై ఆదివారం సాహిత్య సమాలోచన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సృజన సాహితీ ఆధ్వర్యంలో స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాలలో పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి మాట్లాడుతూ ఏనుగు నరసింహారెడ్డి కవిత్వం శిల్ప పరంగా సమున్నతమైనదన్నారు. డాక్టర్ ఎం. పురుషోత్తమాచార్య మాట్లాడుతూ సంగీత సాహిత్యమయమైన రుబాయిల ప్రక్రియను నిర్వహించడంలో కృతకృత్యులయ్యారన్నారు. మునాసు వెంకట్ మాట్లాడుతూ అత్యంత సామాన్య కుటుంబం నుంచి నరసింహారెడ్డి అత్యున్నత కవిగా ఎదిగాడన్నారు. తుల శ్రీనివాస్ మాట్లాడుతూ సన్నివేశాన్ని దృశ్యీకరించడంలో నరసింహారెడ్డి ది అందె వేసిన చేయి అన్నారు. ప్రారంభ సమావేశంలో నరసింహారెడ్డి కవిత్వం పై వ్యాసాల సంపుటి తెరిపిలేని వాన ' గ్రంథాన్ని ఆవిష్కరించారు. రెండవ సెషన్ లో నరసింహారెడ్డి కవిత్వానుశీలనం అనే అంశంపై డాక్టర్ పోరెడ్డి రంగయ్య, ఆచార్య ఎస్. రఘు ప్రసంగించారు. మూడవ సెషన్లో నరసింహారెడ్డి అనువాదాలు పరిశీలన అనే అంశంపై ఎలికట్టె శంకర్ రావు ప్రసంగించారు. నాలుగవ సెషన్లో ఏనుగు నరసింహారెడ్డి విమర్శ దృక్పథం ' అనే అంశంపై గుడిపాటి ప్రసంగించారు. ముగింపు సమావేశానికి నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అధ్యక్షత వహించగా మేరెడ్డి యాదగిరి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముగింపు సమావేశంలో అతిథులుగా డాక్టర్ చింతోజు మల్లికార్జునా చారి, మాదగాని శంకరయ్య, బక్క పిచ్చయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ మండల స్వామి, డాక్టర్ ఉప్పల పద్మ కనకటి రామకృష్ణ, పొట్ట బత్తుల రామకృష్ణ, మహమ్మద్ హసేనా, బరిగెల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై పోరు చేస్తాం

- మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమాం



నవతెలంగాణ- పెద్ద అడిశర్లపల్లి

ప్రజా సమస్యలపై పోరాడుతూ, బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని, కార్యకర్తలకు అండగా ఉంటామని ఎవరు అధైర్యపడవద్దని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్, మండల అధ్యక్షులు యెల్గూరి వల్లపరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్ నివాసంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి మండల బీఆర్ఎస్‌ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్టీ చేరికల పై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలను పరిష్కారించడంలో లేదన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ కు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించుకొవాలన్నారు. సమావేశంలో కొందరు కార్యకర్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఒంటెద్దు పోకడలు పోకుండా గ్రామస్థాయిలో తమ అభిప్రాయాలను స్వీకరించాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల అంజిరెడ్డి,రేటినేని ముత్యంరావు,రామకృష్ణ,రవి, వెంకటయ్య కిషన్ నాయక్,తిప్పన మల్లికార్జున్ రెడ్డి, శ్రీను నాయక్, కార్యకర్తలుపాల్గొన్నారు.
ఈ వార్తను ఫోటోను తప్పక వాడగలరు.

తమకు న్యాయం చేయాలంటూ వేడుకోలు

- అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలంటూ డిమాండ్

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని బేగంపేట గ్రామ పరిధిలోని బీసీ కాలనీ వాసులు ఆదివారం తమ గోడును వెలిబుచ్చారు. సుమారు 32 సంవత్సరాల క్రితం ఓరుగంటి గాలయ్య అనే వ్యక్తి ప్రభుత్వానికి దానం చేసిన భూమిలో 34 కుటుంబాల వారు ఇల్లు కట్టుకొని నివాసముంటున్నారని, మరో 20 మందిప్లాట్లు ఉన్నాయని చెప్పారు. కాగా జెల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి తప్పుల తడకగా ఉన్న ధరణి ద్వారా అట్టి భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. ఇండ్లను తొలగిస్తామని, ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలంటూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు నివాసతులు చెబుతున్నారు. సర్వేనెంబర్ 168లో 38 గుంటల భూమిని పట్ట నుండి తొలగించి న్యాయం చేయాలని బెదిరిస్తున్న శ్రీనివాస్ వ్యక్తిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై లిఖితపూర్వకంగా గతంలో కలెక్టర్ తాసిల్దార్, గ్రామపంచాయతీ కార్యదర్శి, పోలీస్ స్టేషన్ ఇతర అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. న్యాయం జరిగే వరకూ పోరాటం చేనున్నట్లు హెచ్చరించారు.

16న కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం

- ఫంక్షన్‌హాల్లో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 16వ తేదిన కాంగ్రెస్‌పార్టీ భువనగిరి అసెంబ్లీ ముఖ్య కార్యాకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సమావేశం నిర్వహణ కోసం సాయి ఏసీ ఫక్షన్ హాల్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు ముఖ్య కార్యాకర్తల సమావేశం ఉంటుందని భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజాగోపాల్‌రెడ్డి హాజరౌతరన్నారు. 5 వేల మంది వస్తారని భావించి ఏర్పాట్లు చేస్తున్నుట్ల తెలిపారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి సమావేశాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే భువనగిరిలో 16వ తేదిన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బూత్ నుంచి 25 మంది చొప్పున స్వచ్ఛందంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని బూత్ ఏజెట్లు చర్యలు తీసుకుటున్నట్లు పేర్కొన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి గెలిపే ధ్యేయంగా కార్యాకర్తలు పని చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు రాయిగిలో జరుగుతున్న దర్గామ్మ పండుగలో పాల్గొన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు కూర వెంకటేశం, నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, ఈరపాక నర్సింహా, బర్రె జహంగీర్, పాల్గొన్నారు.

సైదులు ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) పార్టీ పురోభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులు వీరబోయిన సైదులు ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెం కటేశ్వరరావు అన్నారు. మండలంలోని కొక్కిరేణి గ్రామంలో ఆదివారం సీపీఐ(ఎం) నాయకులు వీరబోయిన సైదులు సంస్మరణను పార్టీ గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన ర్వహించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొక్కిరేణి గ్రామం ముఖ్యమైన పాత్ర పోషించిందని గుర్తు చేశారు. అంతకు ముందు సైదులు చిత్ర పటానికి పలు వురు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, మాజీ సర్పంచ్ రావులపెంట వెంక న్న, మాజీ ఉప స ర్పంచ్ రావులపెంట బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్ట్ నిడిగొండ శంబయ్య, రేఖ లింగయ్య, డివైఎఫ్ఐ నాయకులు ఒట్టే పు చిన్న సైదులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నూక లింగయ్య, టిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి దేవర నరసయ్య, న్యూ డెమోక్రసీ నాయకులు ధా రావత్ రవి, ధరావత్ సైదా, రిటైర్డ్ ఉ పాధ్యాయులు రామయ్య, ఎల్లావుల చిన్న పాపయ్య, ములకలపల్లి సైదులు, మామిడి గురుమూర్తి పాల్గొన్నారు.

నకిరేకల్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నకిరేకల్:నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 89 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి ప్రధానో పాధ్యాయులు ముసుకు కృష్ణారెడ్డి ఉపాధ్యాయులు ఆర్గనైజర్స్ కొండ శ్రీను, పోతుల రవీందర్, కొండమట్టయ్య, ఎండి ముజీబ్, జిల్లాల వెంకటరెడ్డి, ఓరుగంటి రామ్మూర్తి, మాచర్ల సైదులు, ఎస్కే అమీర్ భాష, వంటిపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం 1988-89 బ్యాచ్‌కి సంబంధించిన విద్యార్థి మీల వాసవి కుటుంబానికి కొండ శ్రీను రూ.20 వేలు, తోటి విద్యార్థులు రూ.30 వేలు కలిపి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

జైభీమ్ యూత్‌కు రూ.50వేల విరాళం



నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని పారుపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఆదివారం జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపోలు లక్ష్మారెడ్డి పాల్గొని జైభీమ్ యూత్‌కు అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు రూ.50 వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జై భీమ్ నిర్వాహకులు మాట్లాడుతూ లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, పెద్ద రామచంద్ర రెడ్డి, గౌర బక్కయ్య,రావుల బాలరాజు, చీర మహిపాల్, మోత్కుపల్లి నవీన్ కుమార్, భూపతి వెంకటేష్ ,అస్గర్, సిద్దులు,కిషన్, వెంకటయ్య, బాల మల్లేశం, బాలరాజు, శ్రీశైలం, మహేష్, తాళ్లపల్లి రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే.. మండలంలోని చల్లూరు గ్రామంలో పెద్దమ్మ గడ్డ వద్ద అంబేద్కర్ జయంతిని ప్రజా సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాసేవ సభ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, పోతరాజు శేఖర్, గణపురం శ్రీకాంత్, గ్రామ పెద్దలు తిరుమణి బాలయ్య గౌడ్ భీముగాని బాల నర్సయ్య గౌడ్, గుంటి భగవంతు, మహేశ్వరం గణేష్, వల్లూరు స్వామి, ఉప్పల కిరణ్, గుంటి నరేష్, ఎండి మౌలానా, బొంత రాజు, ఉచ్చేంతల నరసింహులు, లింగ యువరాజు, మజ్జిగ సాయిలు గుంటి ఆగయ్య పాల్గొన్నారు.

గుట్టలో భక్తులరద్దీ



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వామి ఆలయం కు బారి సంఖ్య లో భక్తులు తరలి రావడంతో ఆదివారం భక్తుల రద్దీ కనిపించింది. ఉదయం నుండే క్యూ లైన్లలో భక్తులు కిక్కిరిసి పోయారు. రాష్ట నలుమూలల నుండి భక్తులు బారి గా తరలివస్తున్నారు.అతి శీఘ్ర దర్శనం కు సూమారు గంట నుండి రెండు గంటల సమయం పట్టింది. దర్మదర్శనంకు 4 నుండి 5 గంటల సమయం పట్టింది.దర్శన అనంతరం ప్రసాద కౌంటర్ వద్ద కూడ భక్తుల రద్ది కనిపించింది. కోండ కింద క్షౌర శాల పుష్కరిణి వద్ద భక్తుల రద్ది ఉంది. భక్తుల కు ఏటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అదికారులు చర్యలు తీసుకుంటున్నారు ఆదివారం ఒక్క రోజే భక్తుల నుండి 61,77,746 ఆదాయం న మకూరింది. ప్ర ధాన బుకింగ్ ద్వారా5,55,050, కైంకర్యముల తో 3200 సుప్రభాతం 13,500 బ్రేక్ దర్శనం ద్వారా5,67,600 వ్రతాల తో 2,44,800 వాహన పూజలు ,వీఐపీ దర్శనం , ప్రచారశాఖ 69,599, పాతగుట్ట 75,659 కొండపైకి వాహన ప్రవేశం 8,00,000 యాదఋషి నిలయం 2,40,318 సువర్ణ పుష్పార్చన 1,59,328 శివాలయం 13,600 పుష్కరిణీ 3650 ప్రసాదవిక్రయం 23,07,820 శాశ్వత పూజలు 75,000 కళ్యాణ కట్ట 1,44,950 ఆలయ పునరుద్ధణ నిధి 4700 అన్నదానం తో 26,321 ఆదాయం వచ్చింది.ప్రసాదశాల, గోశాలను పరిశీలించిన ఈఓ కొండ పైన ప్రసాద తయారీని కొండ కింద ఉన్న గోశాల ను ఆలయ ఈఓ. భాస్కర్‌రావు ఆదివారం పరిశీలించారు. ప్రసాదాల తయారిని అక్కడి ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల తయారిలో ఖచ్చితంగా నాణ్యతను పాటించాలని సుచించారు. గోశాలలో ఉన్న ఆవుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా, దిన శరణ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో షాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపిపి యాదన్న హైకోర్టు జడ్జ్ కాసగళ్ల రామ్ నర్సయ్య,ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకర్, సంస్థ అధ్యక్షులు చింతల సాయిబాబా, బొమ్మ కంటి బాలరాజు, పసుపునూరి వీరేశం, చెక్క కటేష్, సలీం, భాస్కర్ పాల్గొన్నారు.

డీపీఆర్ఓ వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఆదివారం డీపీఆర్ఓ, పి వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా జర్నలిస్టులు శాలువాతో ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న ఆయనను అభినందించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి, సహకారము అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎంబా నరసింహులు, కందుకూరి సోమయ్య, ఎండి కుర్షిత్ పాషా, యేలుగల కుమారస్వామి, గుండు మహేందర్, అరె భాను ప్రసాద్, ముళ్ళకల రవి,అరె సాయికుమార్,బోడ నరేష్, జుకంటి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

సూర్యాపేట తాలూక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేట తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బోనాల రవీందర్, ఉపాధ్యక్షులుగా కక్కిరేణి చంద్రశేఖర్, కార్యదర్శిగా కొత్త ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా పోతుగంటి నరసింహారావు, కోశాధికారిగా చల్లా అశ్వినిలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ మాట్లాడుతూ ఏకగ్రీవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రైస్ మిల్లర్ల సమస్యలు, రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేపట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు రెవెన్యూ డివిజన్ వెంటనే ఏర్పాటు పనులు చేపట్టాలని, ఎన్నికల హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ ఆలేరు పట్టణంలో ఆదివారం వైయస్సార్ గార్డెన్ వద్ద, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వంద రోజులలోపు ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తానని చెప్పారన్నారు. ఇప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. రెవిన్యూ డివిజన్ సాధన కొరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం ,కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, కల్లెపువ్వడవయ్య, కిమిడి ఉప్పలయ్య, పంగ రవి, అంజిబాబు, ఆంజనేయులు, ఎండి సలీం, కామెడీకారు అశోక్, గంప కృష్ణ, మంచన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

9 నెలలుగా విడుదల కానీ డైట్ బిల్లులు

- ప్రభుత్వ హాస్టళ్లు నిర్వహణ అస్తవ్యస్తం
- డ్రగ్స్, గంజాయి ని నిషేదించాలి, విద్యార్థులు వాటి భారీన పడకుండా చూడాలి
- ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా 3 వ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

నవతెలంగాణ-సూర్యాపేట

గత 9 నెలలుగా ప్రభుత్వం డైట్ బిల్లులు ఇవ్వక పోవడం వల్ల సంక్షేమ వసతి గృహాలను నిర్వహించడం అధికారులకు కష్టతరంగా మారిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, మాజీ రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డిలు అన్నారు. జిల్లా ఎస్ఎఫ్ఐ 3వ మహాసభలు ఆదివారం జిల్లా కేంద్రంలోని మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభల ప్రారంభం సందర్భంగా "స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం" జెండాను ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రారంభ సభలో వారు మాట్లడుతూ బిల్లుల మంజూరు కేవలం తెల్ల పేపర్లలో చూసుకోవడానికే కనిపిస్తున్నాయనీ, సంక్షేమ వసతి గృహాల అధికారుల అకౌంట్లలో డబ్బులు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వని కారణంగా సంక్షేమ వసతి గృహాలలో చదివే విద్యార్థులకు



నాణ్యమైన పౌష్టికాహార భోజనం అందడం లేదని పేర్కొన్నారు. వసతి గృహాల అధికారుల దగ్గర డబ్బులు లేని కారణంగా రెగ్యులర్‌మెనూ ఇంప్లిమెంట్ చేయడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయనీ తెలిపారు. పౌష్టిక విలువలు లేని ఆహారం కారణంగా విద్యార్థుల ఆరోగ్యం కుంటు పడుతుందన్నారు. ఆర్థిక సంవత్సరం పూర్తి కావస్తున్నా బిల్స్ చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. 7 వేల కోట్లకు పైగా స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలున్నాయనీ, విద్యా సంవత్సరం పూర్తి కావస్తోందనీ ఇప్పటికే ట్యూషన్ ఫీజులు చెల్లించని కారణంగా ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులను తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నాయనీ పేర్కొన్నారు. ఆర్థిక స్థోమత లేని విద్యార్థులు మెడిసిన్, బిడిఎస్, అగ్రికల్చర్ బీఎస్సీ వంటి కోర్సులు చదవలేక పోతున్నారనీ కార్పోరేట్ ప్రమాణాలతో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎండింగ్లో ఉన్న డైట్ బిల్లులు, స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా బస్ సర్వీసులను పెంచి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. జిల్లా లో డ్రగ్స్ నిషేందించి, విద్యార్థులు డ్రగ్స్ భారీన పడకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ వినోద్ కుమార్, ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పి.ఎస్.యం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, మాజీ జిల్లా అధ్యక్షులు సానబోయిన ఉపేందర్, అక్కినపల్లి వినయ్, తాళ్ల వినయ్, విష్ణు,అభి, జశ్వంత్, సుమన్, సంఘవి, మనీషా సాయి తన్వేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలోని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండమీది మల్లేశం, మాజీ సర్పంచ్ ఊదరి నరసింహ, యూత్ అధ్యక్షుడు మాందూరి నరేష్, నర్సింగ్, అర్జున్, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని నేలపట్ల గ్రామపంచాయతీలో అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ నేత గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మని మాజీ ఉపసర్పంచులు తడక వెంకటేశం, పాలమాకుల యాదయ్య ప్రముఖ న్యాయవాది యనమల నాగరాజు గ్రామ పెద్దలు గుండు నరసింహ గౌడ్ పాలమాకుల నరసింహ, నర్సింగ్, వెంకటేశం, పబ్బు భూషణ్, కొరగోని ఈశ్వర్ గ్రామ పంచాయతీ సిబ్బంది గంగాదేవి రామచంద్రం, పల్లెర్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు. అలాగే దండు మల్కాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దండుమల్కాపురం ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు మాజీ సర్పంచి ఎలువర్తి యాదగిరి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చుక్క రవీందర్ ప్రధాన కార్యదర్శి సంగెం నర్సింగరావు యువజన సంఘం నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు: అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ప్రారంభించి మాట్లాడారు. మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన యువ నాయకులు బాలెంల సైదులు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల



పార్టీఅధ్యక్షుడు లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ అడ్డగూడూరు టౌన్ అధ్యక్షులు పూలపెల్లి సోమిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు గూడెపు పాండు, బాలెంల విద్యాసాగర్, యూత్ కాంగ్రెస్ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు చెడే మహేందర్, ఎన్ఎస్‌యుఐ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు చెడే అంబేద్కర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సురారం నవీన్, మహిళా విభాగం నాయకురాలు వీరలక్ష్మి, వినోద, రాణమ్మ,యాదాద్రి జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగులపెల్లి రమేష్, కడారి రమేష్ బాలెంల సురేష్, పాక సింహాద్రి, మంద రామచంద్ర, పోలీసు మల్లయ్య, దప్పు మల్లేష్, మునపటి బాలు యూత్ కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి సందీప్ రెడ్డి, మరిశెట్టి మల్లేష్, మేకల పవన్, బాలెంల మహేందర్,ఊడుగు మల్లేష్,మధు గౌడ్, పొలెపాక ఉపేందర్, బాలెంల జీవన్, మధుకర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శి బూడిద జానీ మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిధులుగా యాదగిరి గుట్ట మునిసిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమెందర్ గౌడ్ ఏంఆర్ పిఎస్ జాతీయ పొలిటిబ్యూరో సభ్యులు మంద శంకర్ మాదిగ పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు బూడిద సురేందర్, బిట్టు హరీష్ ,బబ్బురి శ్రీధర్, కోప్షన్ పెరబోయిన పెంటయ్య, దళిత సంఘాల నాయకులు పాపట్ల నరహరి, కొన్నే వెంకటేష్ బిజెపి సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ మిట్ట వెంకటయ్య కాంగ్రెస్ యువ నాయకులు ఎరుకల హేమెందర్ గౌడ్ సిపిఐ మండల కార్యదర్శి మహేందర్ ,కళ్లెం కృష్ణ దళిత సంఘాల నాయకులు గుర్రం మహేందర్. సుంచు ప్రేమ్. మాటూరి నవీన్.బూడిద నాగరాజు.గోపి నాగరాజు మీసాల స్వామి. మీసాల ఉప్పలయ్య పేరామాండ్ల స్వామి. మహేష్.కొన్నే నర్సింహా కొన్నే సంజీవ.మోత్కూపల్లి బిక్షపతి. పులిగిల్ల గిరి. కుమార్. మారయ్య. పొట్ట వెంకటయ్య. సుంచు చింటూ బట్టు సత్తిష్. బండి జంగమ్మ. కర్రే ప్రవీణ్. బంగారి. గుండ్లపల్లి శ్రీరామ్. లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలీభ్ రోషన్,యువజన సంఘం అధ్యక్షులు గుండమల్ల సతీష్ కుమార్, సంఘం నాయకులు బల్లెం రామస్వామి, మందుగుల బాలకృష్ణ, మహేశ్వరం స్వామి, గుండమల్ల మల్లేష్, మందుగుల లక్ష్మయ్య,గుండమల్ల రమేష్, వివిధ పార్టీల నాయకులు ఉప్పల లింగస్వామీ, కుమ్మరి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు చిలువేరు అంజయ్య,ఏరోళ్ల వెంకటేష్, సూపపెల్లి శివాజీ, వీరమల్ల కార్తీక్, చెర్క సత్తమ్మ, చింతకింది ఉష, చంద్రరెడ్డి, తదితులు పాల్గొన్నారు.

ఉగాది మహానంది పురస్కారానికి సత్యనారాయణ ఎంపిక

నవతెలంగాణ -హాలియ



క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా తెలుగు వెలుగు ఉగాది మహానంది జాతీయ అవార్డుకు అనుముల మండల ఉపాధ్యాయులు ఆదె సత్యనారాయణ ఎంపికయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీపరీక్షల శిక్షకులుగా, తెలుగు అకాడమీ రచయితగానూ, ఉపాధ్యాయ శిక్షకులుగా గత రెండు దశాబ్దాలుగా వీరు చేస్తున్న కృషికి శ్రీ విరాట్ విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్, తెలుగు వెలుగు సాహితి వేదికలు ఈ పురస్కారం అందించాయి. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి ఎంపిక చేసిన అవార్డు గ్రహీతలను ఎంపిక చేశారు. ముఖ్యఅతిథుల సమక్షంలో హైద్రాబాదులోని శ్రీ త్యాగరాయ గానసభలో 1 ఆదివారం వీరు అవార్డు అందుకున్నారు. పూర్వ ఐఏఎస్ అధికారి శ్రీ మానేపల్లి సుబ్రహ్మణ్యం, తెలంగాణ రాష్ట్ర భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ టి గౌరీ శంకర్, శ్రీ కన్నెగంటి వెంకటరమణ సంయుక్త సంచాలకులు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత తెలుగు వెలుగు సాహితీ వేదిక గౌరవాధ్యక్షులు విశ్వ కళా విరాట్ బ్రహ్మశ్రీ డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య, తెలుగు వెలుగు సాయికి వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోలోజు రాజకుమార్ వంటి అతిరథ మహారథులు పురస్కారాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు.



ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అంతకుముందు మునిసిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫర్నిచర్ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సుధారాణి చిత్రపటానికి నివాళులు

నకిరేకల్ పట్టణానికి చెందిన దేవరశెట్టి సుధారాణి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

వైభవంగా సాగుతున్న బ్రహ్మోత్సవాలు

మిర్యాలగూడ: శ్రీ సీతా రామాంజనేయ స్వామివారి దేవాలయం హనుమాన్ పేట లో 32వ బ్రహ్మోత్సవాలు 13వ తేదీ నుండి 18 వ తేదీ వరకు వైభవంగా జరుగుతున్నాయి .ఆదివారం సుప్రభాత సేవ, ద్రావిడ ప్రబంధ సేవ, పారాయణం, ఆరగింపు నీరాజనం ,మంత్రపుష్పం తీర్థప్రసాదాలు వంటివి జరిగాయి. ఈ కార్యక్రమంలో గుడి అర్చకులు కారంపూడి వంశీకృష్ణమాచార్యులు,తొండపు హరి గోపాలరావు కూరపాటి సాంబశివరావు కుప్పాల సుబ్బారావు వెంపటి లక్ష్మీనారాయణ తడక మల్ల శ్రీనివాస్ చిలుకూరి శ్యాంప్రసాద్ ఎగిటీల సత్యనారాయణ రమేష్, బంటు వెంకటేశ్వర్లు, శివప్రసాద్ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నకిరేకల్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భవన ఆవరణలో ఈనెల 15 న శరత్ మాక్సి విజన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు పసల మరియదాసు, కార్యదర్శి సోమయ్య, ప్రచార కార్యదర్శి శివకోటి ఆంజనేయులు తెలిపారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత రవాణా తో కూడిన ఆపరేషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కంటి పరీక్షలు చేయించుకునే వారు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు తీసుకురావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

అంబేద్కర్ స్ఫూర్తితో మనువాద పాలన కొనసాగిస్తున్న బీజేపీని గద్దె దించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపు

నవతెలంగాణ-సూర్యాపేట



భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు, మనువాదాన్ని కూకటివేళ్లతో కూల్చివేయాలని పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో నేడు దేశంలో మను వాద పాలన కొనసాగిస్తున్న బీజేపీని గద్దె దించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. కుల నిర్మూలన, అంటరానితనాన్ని నిర్మూలించాలని పోరాటం చేసిన అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపిని గద్దె దించేందుకు ఉద్యమాలు తీవ్రతరం చేయాలన్నారు. ఒక పక్క అంబేద్కర్‌ని పొగుడుతూ మరోపక్క ఆయన రచించిన రాజ్యాంగాన్ని తొలగించాలని బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉన్న ప్రజాస్వామ్య,లౌకిక సూత్రాలను తొలగించడం దుర్మార్గమన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే ధ్యేయంగా సామాజిక శక్తులు పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న,జె.నరసింహ రావు మేకనబోయిన శేఖర్,ఎలుగురి గోవిందు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు రిటైర్డ్ తాసిల్దార్ పెరుమాళ్ళ రాజారావు, నాయకులు వల్లపుదాస్ సాయికుమార్, కోడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకోసం పనిచేసే జహంగీర్‌ను గెలిపించండి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పేద ప్రజల, కార్మిక వర్గం కోసం పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ని, భువనగిరి నుండి ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి పార్లమెంటుకు పంపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం సీపీఐ(ఎం) నియోజకవర్గ, మండల కార్యదర్శిల సమావేశం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లాది సంపదను పెంచుకోవడం కోసం, రక్షించుకోవడం కోసమో డబ్బు బలంతో ఎన్నికలలో పోటీ పడుతున్నారని అన్నారు. సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గత 35 సంవత్సరాలుగా తన జీవితాన్ని పణంగా పెట్టి పేదల కోసం, కార్మికుల కోసం, కర్షకుల కోసం, పీడిత ప్రజల పక్షాన అనేక పోరాటాల నిర్వహించిన చరిత్ర ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు బండారు రవి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్ రావు ,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొప్పాని పద్మ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు కిషోర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరి బాలరాజు ,కల్లూరి మల్లేశం, ఆలేరు మండల కార్యదర్శి దూపటీ వెంకటేష్, మోటకొండూర్ మండల కార్యదర్శి బోలగాని జయరాములు, యాదగిరిగుట్ట మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు, తుర్కపల్లి మండల కార్యదర్శి పోతురాజు జహంగీర్, ఆత్మకూర్ మండల కార్యదర్శి వేముల బిక్షం, గుట్ట పట్టణ కార్యదర్శి మేకల భాస్కర్ రెడ్డి, రాజపేట మండల కార్యదర్శి బబ్బురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల అస్వస్థతకు గురైన విద్యార్థులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం ఆయన హాస్టల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులను, సిబ్బందిని కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందజేస్తున్న వంటల నాణ్యతను పరిశీలించారు. నాణ్యమైన పౌష్టికాహార బంధించాలని సంక్షేమ శాఖ అధికారులకు ప్రిన్సిపాల్‌కు తెలియజేశారు. త్రాగునీరు పరిశుద్ధంగా ఉండేవిధంగా అవసరమైతే కాచి వడపోసి చల్లార్చి అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు గదులలో గాలి వెలుతురు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు కూర వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజా గొంతుక జాహంగీర్‌ను భువనగిరి ఎంపీగా గెలిపించండి



- సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు

నవ తెలంగాణ- కేతపల్లి

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజాగొంతుక భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ ను ప్రజలు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు కోరారు .కేతపల్లి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఈ సందర్భంగా జరిగిన సభలో అయన మాట్లాడుతూ జహంగీర్ 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీ, వివిధ ప్రజా సంఘాల్లో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ త్రాగునీరు సాగునీరు మూసి నదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన ప్రజానాయకుడు జహంగీర్ అన్నారు. నీతి నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజా పోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి జహంగీర్ గతంలో యువజన విద్యార్థి సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించాడని తెలిపారు.భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంచాలని ఉద్యమాలు నిర్వహించడం సిపిఎం పార్టీ పోరాటాల ఫలితంగా పేదలకు భూములు ఇండ్ల స్థలాలు సాధించి పెట్టారన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్న జహంగీర్ సుత్తి కోడల నక్షత్రం గుర్తుపైన రాజకీయాలకతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో, సిపిఎం మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య రైతు సంఘం జిల్లా నాయకులు ఏళ్ల అశోక్ రెడ్డి సిపిఎం మండల నాయకులు వంగూరి వెంకన్న వీరబోయిన సోదయ్య ఆదిమల్ల నాగయ్య పెరిక మల్లయ్య పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంతో స్వచ్ఛమైన పాలన

- మాజీ సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - దేవరకొండ



సమాచార హక్కు చట్టం 2005 పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమాచారం కమిషనర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వర్రీ వెంకటేశ్వర్లు అన్నారు . ఆదివారం దేవరకొండ రిటైర్డ్ ఉద్యోగ సంఘం భవనంలో సమాచార హక్కు సాధన సమితి జిల్లా కోశాధికారి కేతవత్ రమేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమాచారహక్కు చట్టం సామాన్య ప్రజల వజ్రాయుధం అన్నారు . సమాచార హక్కు చట్టంపైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రభుత్వ కార్యలయాలలో పారదర్శకత జవాబు దారితనం సమాచార హక్కు చట్టంతోనే సాధ్యమన్నారు. సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గాదెపాక మధు కుమార్ , డివిజన్ అధ్యక్షులు రామావత్ కిషన్ నాయక్ , రిటైర్డ్ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, వనమాల రమేష్ నేత, జీడిమెట్ల బాబు, జిల్లా కన్వీనర్ నజీర్, శ్రీనివాస్, బక్కతట్ల వెంకటయ్య, ఎండి సిరాజ్, నరేష్, కంబాలపల్లి అంజి, పంతు నాయక్, గిరి రేకులగడ్డ, సీత నాయక్, వెంకటేశ్వర్లు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.